తెలంగాణా జాతీయ దినపత్రిక

గోల్కొండ పత్రిక

N H. 46 Estd: 1925
GOLKONDA PATRIKA HYDERABAD

సంపుటి: 8 సంచిక: 230
4 పేజీలు : వెల 0-1-0
హైదరాబాద్: శుక్రవారం
30—9—1955

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ;

30.9.55

పార్లమెంటు శీతాకాలసమావేశం

న్యూఢిల్లీ, సెప్టెం 29
దీపావళితర్వాత తొలి సోమవారం నవంబర్ 21 వ తేదీన పార్లమెంటు శీతాకాల సమావేశం ప్రారంభంకాగలదని నేడు లోకసభలో స్పీకర్ సూచించారు. లోకసభ ప్రస్తుతసమావేశం పూర్వం ప్రకటింపబడినట్లు కాక శనివారం అక్టోబర్ మొదటి తేదీన ముగుస్తుంది.
(యు. పి- ఐ)

'రక్షిత కౌలుదార్ల కధిక భద్రత'-అసెంబ్లీలో బిల్లు ప్రతిపాదన

శాసనంవల్ల రైతులు లాభం పొందాలని ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, సెప్టెం29
పెద్దభూస్వాముల భూముల సేద్యం చేస్తూ ఇంకా సాధారణ కౌలుదార్లుగానే ఉన్నవారిని రక్షిత కౌలుదార్లుగా మార్చ ఉద్దేశించే హైదరాబాద్ కౌలుదారీ వ్యవసాయ భూముల సవరణ బిల్లు ప్రథమ పరిశీలనను నేడు రాష్ట్ర శాసనసభ పూర్తి చేసినది. రక్షిత కౌలుదార్లకు ఎక్కువ భద్రతను చేకూర్చుటకై ఈ బిల్లును అనుసరించి భూస్వామి స్వంతసేద్యానికై వారినుండి భూముల స్వాధీనం చేసుకొనే క్లాజులో గూడా తగు మార్పులు చేయబడుతవి.



ముఖ్యమంత్రి రామకృష్ణా రావు గారు నేడు 1952సంవత్సరపు హైద్రాబాద్ పబ్లిక్ సర్వెంట్స్ కమిషన్ (నంద్రదింపుల) రెగ్యులేషన్లకు సవరణలను శాసనసభ ముందు ఉంచారు. న్యాయమంత్రి గోపాల్ రావుఎల్బోటే వీరు 15 లేదా అంతకన్నా తక్కువ భూవనతిని కలిగిఉన్నవారు తమ భూవనతిని వివరాల అందచేశారని, విధానాలవల్ల రక్షిత కౌలుదార్లు 23 లక్షల ఎకరాల కలిగిఉన్నారని తెలిసినదని, ప్రభుత్వం కౌలుదార్లకు కౌలుకూర్చి భద్రతను తనకే ఎ. రామారెడ్డి (సి. పి. ఎఫ్) బిల్లు రచనలో కొన్ని లోపాలున్నాయని సూచించారు.

ప్రతిపక్ష నాయకుడు దేశ్‌పాండే ఈ బిల్లు నిండు హృదయంతో సిద్ధం చేయబడలేదని పరిస్థితులఆసుకొనుటకై ఇంకా సమగ్రంగా ఉండవలెనని అప్పగించబడిన భూమిలో 51 శాతము భూస్వాములవద్దనూ 33 శాతము అప్పుల క్రిందనూ ఉన్నదని వడంబతో మ్ముది

పక్ష సభ్యులు ఇచ్చివేస్తామనే పేరుతో భూస్వాములు రక్షిత కౌలుదార్లనుండి భూముల స్వాధీనం చేసుకొంటున్నారని మిగులు భూముల మేనేజిమెంటుకు స్వాధీనం చేసుకొనే హక్కును ప్రభుత్వం ఎన్నడూ ఉపయోగించ లేదని ఈబిల్లుపై మాట్లాడుతూ తెలిపారు.

దేవిసింగ్ చౌహాన్ కాంగ్రెస్ తరఫున బిల్లు ఇంకా సమగ్రంగా ఉండి ఉండవలెనని అన్నారు.

శ్రీనివాస్ రావు కదం కౌలుదారీ శాసనమును అమలుపరచే ఉద్యోగ బృందం సమర్థవంతంగా ఉండాలని

తనకే ఎ. రామారెడ్డి (సి. పి. ఎఫ్) బిల్లు రచనలో కొన్ని లోపాలున్నాయని సూచించారు.

ప్రతిపక్ష నాయకుడు దేశ్‌పాండే ఈ బిల్లు నిండు హృదయంతో సిద్ధం చేయబడలేదని పరిస్థితులఆసుకొనుటకై ఇంకా సమగ్రంగా ఉండవలెనని అప్పగించబడిన భూమిలో 51 శాతము భూస్వాములవద్దనూ 33 శాతము అప్పుల క్రిందనూ ఉన్నదని వడంబతో మ్ముది

ఇచ్చివేసిన భూములు ఇతర కౌలుదార్లకుఇచ్చేవిధ్వాట్ల చేయాలనికోరారు. కట్టా రామారెడ్డి మాట్లాడుతూ కౌలుదారీ నిబంధనలనుండి తప్పించుకొనడానికి భూస్వాములు తమకుటుంబసభ్యుల లోనే భూములు పంచుకొన్నారని పోలీసు వారు ప్రత్యక్షంగానో పరోక్షంగానో భూవివాదాలలో భూస్వాములకు తోడ్పడినారని అందువల్ల ప్రభుత్వం కుటుంబమునగా నిర్వచనమిచ్చి శాసనంద్వారా కౌలుదార్లకు కలిగే ప్రయోజనాల కాపాడాలని రక్షిత కౌలుదార్లుతొలగింపబడకుండాపోలీసు మరియు రెవెన్యూ అధికారులతోడ్పడాలని వాదించారు.

శేషారావు వాఘ్మారే శ్రీహరి (కాంగ్రెస్) సూచిన శాసనం కౌలుదార్లకు రక్షణఇవ్వగలదన్న విశ్వాసాన్ని వెల్లడి చేశారు.

ముఖ్యమంత్రి చర్చకు సమాధానమిస్తూ కౌలుదార్లు తొలగింపబడుటకు న్నారని దోరకే అన్నందువల్ల లాభం లేదని చట్టంలో వారి ప్రయోజనాల రక్షణకు అవకాశం కల్పించబడినదని వారు దానితో లాభం పొందాలని రెవెన్యూ అధికారులు తిగాయిదాల తీర్చేటని పెట్టుకోరని రాజకీయసంస్థలు రైతులలో రిగిన జాగృతిని కలిగించి వారికి తోడ్పడాలని అన్నారు. న్యాయాన్ని పొందుటకు వారు కృషి చేయవలెను. కౌలుదారీ చట్టనిబంధనల ఉల్లంఘించిన రెవెన్యూ అధికారులపై తగుచర్యలు తీసుకొనడానికి మేము ఉన్నాము" అని అన్నారు. సంఘం లో అసహిష్ణుత్వమైన అరిక ఇవ్వ వాన్ని పొందుతున్నది. ప్రజలు అవసరమైన విధంగా సర్దుకొనవలెను అని సూచించారు మీరు. ఈబిల్లు ప్రథమ పరిశీలన ముఖ్యమంత్రినమాధానంతర్వాత పూర్తి అయినది. రేపు దీని క్లాజువారీ చర్చ జరుగగలదు.

(యు- పి- ఐ)

పాకగవర్నర్ జనరల్ అధికారాల కుదింపు

రాష్ట్రాలలో గవర్నర్ పరిపాలనను ప్రకటించు విషయంలో

కరాచి, సెప్టెంబర్ 29
రాష్ట్రాలలో గవర్నర్ పరిపాలనను ఏర్పరచుటకు సంబంధించిన 1935నంవత్సరపు భారత ప్రభుత్వ చట్టంలోని 92 ఎ సెక్షన్‌ను నిన్న పాకిస్థాన్ మంత్రివర్గం ఒక సవరణను ఆమోదించినది.

ఈ సవరణను అనుసరించి ప్రతిపాదింపబడే బిల్లుద్వారా పాకిస్థాన్‌లోని ఏ రాష్ట్రంలోనైనా 14 నెలలకన్నా కేసులలో అప్పగింతఅవసరమని ఒత్తిడివల్ల ఇరిగినదని ప్రభుత్వం తన శాసనానికి ఒక సవరణద్వారా రక్షిత కౌలుదార్లు

తనకే ఎ. రామారెడ్డి (సి. పి. ఎఫ్) బిల్లు రచనలో కొన్ని లోపాలున్నాయని సూచించారు.

ప్రతిపక్ష నాయకుడు దేశ్‌పాండే ఈ బిల్లు నిండు హృదయంతో సిద్ధం చేయబడలేదని పరిస్థితులఆసుకొనుటకై ఇంకా సమగ్రంగా ఉండవలెనని అప్పగించబడిన భూమిలో 51 శాతము భూస్వాములవద్దనూ 33 శాతము అప్పుల క్రిందనూ ఉన్నదని వడంబతో మ్ముది

అంతర్ విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ టోర్నమెంటు

ఫైనల్స్‌లో ఉస్మానియా జట్టుప్రవేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 29
ఇక్కడ జరుగుతున్నదక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ టోర్నమెంటులో నాగపూర్ జట్టు ఒక గోల్ చేయగా ఉస్మానియా జట్టు రెండు గోల్‌లచేసి ఓడించడం ద్వారా ఫైనల్స్‌లో ప్రవేశించినది.

రేపు పోటీ జరుగుతున్న ఆంధ్ర బొంబాయి జట్లలోని విజేతలతో ఉస్మానియా జట్టు ఆడగలదు.

నేడు ఆంధ్ర మద్రాస్ జట్టులు తిరిగి ఆడగా ఆంధ్ర ఆరుగోలులు చేసినది. మద్రాస్ ఒక్కగోలును చేయలేకపోయినది. మూడవఆటలోబొంబాయి జట్టు నిలోకాను ఒక్కగోలుతోఓడించినది.
[యు- పి- ఐ)

ఇండియాలో బేడ్గ ఉత్పత్తి

న్యూఢిల్లీ, సెప్టెం 29
1954-55 సంవత్సరంలో భారతదేశములో 131 మిలియన్ల రేజర్ బ్లేడ్లు ఉత్పత్తిఅయినవని ఎస్.పి. సమంత్రిత్రిత్వశాఖ. జి. కృష్ణమాచారిగారు లోకసభలో నేడు తెలిపారు. భారతీయ బ్లేడ్ ఉత్పత్తిదారులకు తోడ్పడేనిమిత్తం భారత ప్రభుత్వం ఒక అమెరికన్ నిపుణుని పిలిపించినది. ఇతను ఇండియా బ్లేడ్ల నాణ్యత హెచ్చించుటకు సలహాలు ఇవ్వగలరు.

ఆర్థిక వ్యవస్థను పారిశ్రామికం చేయాలి

దానికి అనుగుణంగా విద్యను రూపొందించాలని బొంబాయి గవర్నర్

పూనా, సెప్టెం 29
బొంబాయి గవర్నర్ డా॥ హరేకృష్ణ మెహతాబ్ పూనా విశ్వవిద్యాలయ వార్షిక సమావేశంలో స్నాతకోపన్యాసంయిస్తూ ప్రజల అవసరాల్ని తీర్చడానికి ఇండియా ఆర్థిక వ్యవస్థను పారిశ్రామికంచేసి, ప్రతిపౌరుడూ ఆ ఆర్థిక వ్యవస్థలో పరిపూర్ణమైన ఉపయుక్త జీవనాన్ని సాగించే అర్హతల్ని సంపాదించుకొనేటట్లు విద్యనురూపొందించాలని ఉద్బోధించారు.

విద్యావిధానం దారిద్ర్య నమస్యను పరిష్కరించేదిగా ఉండాలని, లేకుంటే విద్యకు ప్రయోగాత్మక ప్రయోజనం ఉండదని ఆయనన్నారు. ప్రస్తుతవిద్యా విధానాన్ని విమర్శించడం సరికాదన్నారు.

విద్య జీవన పద్ధతుల్ని కల్పించాలని అది ప్రజల ఆర్థిక పరిస్థితులతో సన్నిహిత సంబంధాన్ని కలిగి ఉన్నదని అన్నారు.

కలకత్తాకు హైద్రాబాద్ ఫుట్‌బాల్ ఆటగాండ్రు

హైద్రాబాదు, సెప్టెంబరు 29
అక్టోబరు 6 నుండి 9 వరకు కలకత్తాలో జరుగనున్న ట్రయల్ ఆటలలో పాల్గొనడానికి హైద్రాబాదురాష్ట్ర సెంట్రల్ వాలీబాల్ సంఘం క్రింది వారిని ఎన్నుకొన్నది: శ్రీ తిమ్మారెడ్డి వెంకట్రామారెడ్డి, వెంకటరంగారెడ్డి విజయరామారావు, ఆర్. ఎస్. యల్లారావు, బలరాం, విశ్వనాథన్, వజీద అలీ; కర్ర, సాలయ్య, దయాకర్ రెడ్డి వీరు అక్టోబర్ 3 వ తేదీన బయలు దేరి కలకత్తా వెడుతారు.

ఆటయల్ పోటీలలో చైనాతో సంపించేజట్టును ఎన్నుకొంటారు.

సంగీత, పాటల పోటీ

హైదరాబాద్, సెప్టెం 29
భారతసంఘ ఆధ్వర్యంలో అక్టోబరు 2వ తేదీ సాయింత్రం 4-15నంబలకు తిలక్ టాకీసువద్దగల బాలాజీ భవనంలో సంగీత, పాటలపోటీ జరుగును.

ఈ పోటీలో 18 సంవత్సరాలకు తక్కువ వయస్సులగల బాల బాలికలు పాల్గొనవచ్చును. జడ్జీ నిర్ణయానుసారం గెలుపొందిన వారికి ఒకటిగాని అంతకన్న ఎక్కువ బహుమతులుగాని రావచ్చును.

బహుమతులను అక్టోబరు 3వ తేదీన కార్మిక, పబ్లిక్ వర్క్సుశాఖా మంత్రి శ్రీ॥ జి. ఎస్. మేల్కోటే పంపిణీ చేస్తారు.

3-5-574 నారాయణగూడలోగల భారతసంఘ కార్యదర్శికి అభ్యర్థులు అక్టోబరు 1వ తేదీలోగా తమ పేర్లు తెలియ జేయాలి.

కేంద్ర పి. ఎస్. పి. తో సంబంధాల తెంపివేత

రాష్ట్ర పి. ఎస్. పి. భిన్నవాదుల నిర్ణయం

హైదరాబాద్, సెప్టెం 29
హైదరాబాద్ రాష్ట్ర పి.ఎస్.పి. భిన్నవాదుల వార్షిక సభలో రెండవ రోజు నేడు కేంద్ర ప్రజాసోషలిస్టుపార్టీతో అన్ని సంబంధాల త్రెంచుకొని సోషలిస్టుపార్టీగా ఏర్పడుటకు నిర్ణయించుకొన్నారు. ఈసమావేశాలకు రాష్ట్ర పి. ఎస్. పి. 216 డెలిగేట్లలో 132 మంది హాజరయ్యారు.

పి. ఎస్. పి. కేంద్ర కార్యవర్గం పార్టీ నిబంధనావళి మరియు విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరించి పలుమరుల పార్టీకుండి నప్పెం డు చేస్తూ పార్టీకి ప్రాతినిధ్యం వహించేహక్కును కోల్పోయినదని విరసభ ఒక తీర్మానాన్ని చేసినది. ప్రభుత్వంలోకి ప్రవేశించకుండా దేశంలో బలీయమైన సోషలిస్టు ఉద్యమాన్ని నిర్మించుటకై సోషలిస్టులు కృషిచేయాలని అధికారం చేపట్టిన తర్వాత దేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చుటకు ఆవశ్యకత కలదని, ఈఆశయసాధనకై కృషిచేయ దేశ వ్యాప్తంగా సోషలిస్టు పార్టీని నిర్మించుటకు త్వరలోనే ఒక కన్వెన్షన్ జరుపవలెనని కోరుతున్నది. నూతన సోషలిస్టుపార్టీకై నియమావళి రూపొందించుకొనబడేవరకు పి. ఎస్. పి. నియమావళిని అనుసరించేవీరి పార్టీని నడుపుకొనుటకు తీర్మానించబడినది.

సోషలిస్టు వ్యవస్థా నిర్మాణానికై కాంగ్రెస్ పార్టీచేసిన తీర్మానం ప్రతిపక్షముల కొంతివరకు ఆమోదయోగ్యమైనదిగా కలిగినదని, ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ చేసినదల్లా పట్టి ప్రచారమునని, పూర్వం పబ్లిక్ వర్క్సుశాఖ క్రింద జరిగే వ్యయం పంచవర్షప్రణాళిక పేరుతో ఇప్పుడు జరుపబడుచున్నదని ఆనాకట్టులకట్టడం ఫ్యాక్టరీల నిర్మాణం వలనవల్లనే సోషలిజం స్థాపించబడదని బ్రిటిష్ ప్రభుత్వ కాలంలోను ఇట్టి అభివృద్ధినులు జరిగినవని మరోతీర్మానంలో పేర్కొనబడినది.

హైదరాబాదులో ముఖ్యంగా కాంగ్రెస్ పార్టి భూస్వాములు జాగీర్దార్లు దేశిలోకిపోయినదని వీరు రైతాంగానికి అణచివేస్తున్నారని భూపంపిణీలవల్ల చేలమంది కౌలుదార్లు భూములనుండి తొలగింపబడి తాంగ్రెస్ పర్వరచే సోషలిస్టువ్యవస్థ ఈ తీయగానె ఉండగలదని స్పష్టం చేయబడినది. క్రొత్త పార్టీ నియమాలు నిధుల సేకరణ క్రమశిక్షణ మొదలగు అంశాలు నేటి సమావేశంలో చర్చింపబడినవి.
(యు. పి. ఐ)

నాగార్జున సాగర్ కంట్రోలు బోర్డు

తొలి సమావేశంలో వివిధ నియామకాలు

హైదరాబాద్, సెప్టెం 29
ఆంధ్ర ముఖ్యమంత్రి గోపాల రెడ్డిగారి అధ్యక్షతన నేడు ఇక్కడ నాగార్జునసాగర్ కంట్రోలు బోర్డు ప్రథమ సమావేశం జరిగినది.

హైదరాబాద్ ముఖ్యమంత్రి రామకృష్ణారావు, ఆర్థికమంత్రి వినాయకరావు పి. డబ్ల్యు. డి. మంత్రి జాక్టర్ మెల్కోటే, ఆంధ్ర ఉపముఖ్యమంత్రి ఎన్. సంజీవరెడ్డి, విద్యుచ్ఛక్తి మంత్రి గౌతులచ్చన్న, హైదరాబాద్ ఆర్థిక పి. డబ్ల్యు. డి. కార్యదర్శులు ఆంధ్ర పి. డబ్ల్యు. డి. కార్యదర్శి, హైదరాబాద్ ఆంధ్ర మేజర్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్లు నాగార్జునసాగర్ ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ ఎన్. చక్రవర్తి భారత ప్రభుత్వ కేంద్రజల మరియు విద్యుచ్ఛక్తి కమిషన్ ప్రతినిధి భార్గవ ఈసమావేశంలో పాల్గొన్నారు.

బోర్డు కార్యదర్శిగా అల్లూరెడ్డిని నియమించుటకు ఈ సమావేశంలో నిర్ణయించబడినది- ఆంధ్ర రిటైర్డు అకౌంటెంట్ జనరల్ నర్సింగరావు ఆర్థిక సలహాదారు చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ గా, గోదావరి ఉత్తర కాల్వప్రాజెక్టు (హైదరాబాద్) సూపరింటెండింగ్ ఇంజనీర్ జాఫర్ అలీ నాగార్జునసాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరుగాను నియమించబడినారు.

బోర్డు రెండవ సమావేశం అక్టోబర్ 29వ తేదీన డామ్ ప్రాంతంలో జరుగుతుంది.

డిసెంబర్ తొలి భాగంలో ప్రధాని నెహ్రూ రు. 122కోట్ల ఆంధ్రహైదరాబాదు ఈ బహుళ ప్రయోజన ప్రాజెక్టుకు శంకుస్థాపనను చేయగలరని తలచబడుతున్నది.

అసెంబ్లీ వార్తలు

పత్రికలు తప్పుగా ప్రచురించినవని దేశ్‌పాండే ప్రస్తావన

హైదరాబాద్, సెప్టెంబర్ 28
హైదరాబాద్ శాసనసభలోనేడు ప్రశ్నోత్తరాల సమయం ముగిసినవెంటనే ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. డి. దేశ్‌పాండే లేచి నిన్నసభలో తాను చేసిన ప్రసంగం పత్రికలలో తప్పుగా ప్రచురించబడినట్లు అధ్యక్షస్థానంలోనున్న డిప్యూటీస్పీకర్ శ్రీరంగారెడ్డికి తీసుకొనవచ్చారు.

డిప్యూటీస్పీకర్ శ్రీ దేశ్‌పాండేను ప్రసంగం వినమించి కూర్చుండుమని, లేకుంటే సభనుండి వెళ్ళిపోవలసిందని చెప్పినట్లు ఒక స్థానిక పత్రిక ప్రకటించిన దానిని పేర్కొని తనజ్ఞానక మున్నంతవరకు డిప్యూటీ స్పీకర్ ప్రత్యేకంగా తనమీగాక కల్లోలితంగా నేనుంటే సభనుండి వెళ్ళిపోవలసిందిగా సభ్యుల్ని కోరుతానన్నారని శ్రీదేశ్‌పాండే అన్నారు. దీని పై డిప్యూటీ స్పీకర్ వివరణను ఆయన కోరారు.

శ్రీరతన్‌లాల్ కాటెచ (కాం) శ్రీ గవనే ప్రసంగాన్ని తరచుగా వ్యతిరేకించిన విషయమై ఆ పత్రికానార్థ అక్షరాలా ఉన్నదని కూడా శ్రీదేశ్‌పాండే వివరించారు.

ఒక స్థానిక తెలుగు దినపత్రికలో శాసనసభ గోవా తీర్మానాన్ని త్రోసివేసినట్లు పేర్కొనడాన్ని కూడా శ్రీ దేశ్‌పాండే ప్రస్తావించారు.

డిప్యూటీస్పీకర్ సమాధానమిస్తూ నిన్న శాసన సభ్యులనుద్దేశించే అన్నానని, అది సహజంగా శ్రీ దేశ్‌పాండేను కూడా కలుపుకొని వుంటుందని అన్నారు. తెలుగు దినపత్రికలో అన్నట్లు వార్త విషయం ప్రసావిస్తూ, ఆ విషయం పరిశీలించి తరువాత సభకు తెలుపుకొనన్నారు.

అస్సాం బర్మా సరిహద్దు

ప్రత్యేక సమస్యగా ఏమీ లేదని లోకసభలో వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29
ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో ఒక ప్రశ్నకు బ్రాతిమూలకంగా సమాధానమిస్తూ పిడోమీదుగా గోవాకు భారతీయ వ్యాపారస్తులు సరుకులు ఎగుమతి చేయజాన్ని నిరోధించుటకై తగు చర్యలు తీసుకొనుటకు ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, భారతదేశంనుండా ఇక్కడ పోర్చుగీస్ స్థావరాలకు ఎగుమతికై నిషేధింపబడిన వస్తువులు తప్పుగా రవాణా చేయబడుతున్నట్లు తెలుస్తున్నదని సూచించారు.

నేపాలీ కమ్యూనిస్టు సంస్థ బిహార్ లో తమ సంబంధాన్ని ఏర్పరచుకున్నదా అని మరొక సభ్యుడు అడుగగా బిహార్ నేపాల్ సరిహద్దులో వ్యక్తుల రాకపోకలపై ఎటువంటి నిర్బంధాలు లేవని భారత వ్యతిరేక లేక నెపాల్‌వ్యతిరేక ప్రచారం జరుగుతున్నట్లు ప్రభుత్వమునకు తెలియరాలేదని ఏవైనాఅక్రమ చర్యలు ప్రభుత్వదృష్టికి వచ్చినా అవి అణచివేయ బడగలవని తెలిపారు ప్రధాని నెహ్రూ. ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి అస్సాం బర్మా సరిహద్దు ఇన్స్పెక్టరుకు ప్రత్యేక సమస్యగా మారలేదని ఈశాన్యసరిహద్దు ఏజన్సీ ప్రాంతం బర్మా సరిహద్దులో పెక్కు పరిపాలక మరియు అస్సాం రైఫిల్స్ కేంద్రాల ఏర్పాటు కమ్యూనికేషన్స్ సంబంధాల అభివృద్ధి హత్యా నేరాల తగ్గించివేసినవని ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు. (యు- పి- ఐ)

ఇండోనేషియాలో తొలి ఎన్నికలు

స్వాతంత్ర్యం ఆర్జించుకొన్న పది ఏండ్ల తర్వాత

జకార్తా, సెప్టెం 29
ఇండోనేషియా స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొన్న పదినంవత్సరాలతర్వాత నేడు ప్రారంభమైన తొలి జనరల్ ఎన్నికలలో 43 మిలియన్ల కన్నా ఎక్కువ మంది తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారని తెలపబడుతున్నది.

ఈఎన్నికలద్వారా ఇండోనేషియా సూచన శాసనసభ ఎన్నుకొనబడుతుంది. 25 జిల్లాలు మినహా పూర్తి దేశంలో నేడు పోలింగ్ జరుగుతున్నది. ఈ జిల్లాలో రెండు నెలలలోగా ఎన్నికలు జరుగగలవు.
(యు. పి. ఐ.)

ఐసెన్‌హోవర్ ఆరోగ్యం

డెన్వర్, సెప్టెంబర్ 29
ప్రసిడెంట్ ఐసెన్‌హోవర్ ఆరోగ్యం సరిగానే ఉన్నదని బుధవారం ప్రశాంతంగానే గడిపాడు. మెడికల్ బులిటెన్ తెలుపుతున్నది. అధ్యక్షులు ఆక్సిజన్ టెంటులో రాత్రిపూట నిద్ర
[యు. పి. ఐ]

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము

హైదరాబాద్.

1956 జనవరి 1 వ తేది నుండి ఫిబ్రవరి 10 వ తేది వరకు,

ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో మైక్రోఫోన్ ఏర్పాట్లు చేయుటకు నిర్ణీతఫారముల మీద టెండర్లు కోరబడుచున్నవి. ఫారములు ఎక్జిబిషన్ ఆఫీసు ముకరంజాహిల్రోడ్ హైద్రాబాదు నుండి పొందవచ్చును.

టెండర్లు పంపుటకు 20-10-55 సా॥ 5-0 K॥ ఆఖరు తేది.

అమెరికా చైనా చర్చలు

ఉభయ దేశాలకు సంబంధించిన ముఖ్య సమస్యలపై

జెనీవా, సెప్టెం 28

అమెరికా రాయబారి అలెక్సిస్ జాన్సన్ మరియు చైనా రాయబారి వాంగ్ పింగ్‌నాన్‌లకుమధ్య 13వ సమావేశం నేడిక్కడ ప్రారంభమైనది.

ఉభయ దేశాలమధ్య పౌరుల పరస్పరాలపై కుదిరిన ఒడంబడిక అమలుకరం అజెండాలోని రెండవ అంశమైన ఉభయ దేశాలమధ్య యితర ముఖ్య సమస్యల చర్చకు వీరు ఉపక్రమించారు.

నేటి చర్చలు 105నిముషాలపాటు జరిగినవి. ఆతరువాత విడుదల చేసిన ప్రకటనలో పౌరుల పరస్పరాల ఒడంబడిక అమలు విషయమై ఉభయ రాయబారులూ చర్చించుకొని అమెరికా, కమ్యూనిస్టుచైనాలమధ్య యితర ముఖ్యసమస్యలపైకి ఒకరి అభిప్రాయాల నొకరు తెలుసుకొన్నారని పేర్కొన్నారు. రాయబారుల తరువాత సమావేశం అక్టోబరు 5వ తేదీన జరుగును.

ప్రజా సోషలిస్టుపార్టీ

ద్వితీయ వార్షిక సమావేశం

హయిద్రాబాద్, సెప్టెం 29

హయిద్రాబాదు రాష్ట్ర ప్రజా సోషలిస్టుపార్టీ ద్వితీయ వార్షిక సమావేశం అక్టోబరు 21, 22 తేదీలలో నికింద్రాబాదులో జరుగును. సమావేశం ప్రారంభించుటకు లోకసభ ప్రతిపక్ష నాయకులు పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఆచార్య జె. బి. కృపలానీగారు అంగీకరించినారు.

సమావేశం ఆహ్వానసంఘ సభ్యులుగా యీక్రిందివారితో ఒక కమిటీ నిర్పరచబడింది.

శ్రీ జె. వెంకటేశం (అధ్యక్షులు) శ్రీ జె. ఆర్. అబ్బయ్య, శ్రీ మానవ నత్యనారాయణమూర్తి (కార్యదర్శులు) శ్రీ యం. లక్ష్మయ్య (కోశాధికారి). సభ్యులు: శ్రీయాతులు అలెగ్జాండరు, యం. స్వామి, జా॥ హనుమంతరావు కె. సోమయాజులు, డా॥ నిరైరా, [illegible] అడ్వొకేటు, జోసెఫ్ గబియర్, టి. నారాయణ, లోకనాథం, ఎ. వి. సత్యం, లక్ష్మణ రావుగార్ చెల్కర్, వంకజరాజ్, రంగ్నాథం, యితరులు నాయుడు, వి. పరినాథ్ మరియు కాశీరాం శ్రీకె. శ్రీరాజుశాస్త్రిగారు ప్రచార కార్యదర్శిగా నియమింపబడ్డారు.

సమావేశానికి సుమారు 500 మంది ప్రతినిధులు రాష్ట్రం అన్ని మూలల నుండి వస్తారని వీరికితగిన ఏర్పాట్లు చేయుటకు ఆహ్వానసంఘంవారు ప్రయత్నిస్తున్నారు.

ఆహ్వానసంఘ కార్యాలయం నికింద్రాబాదు రైల్వేస్టేషన్ ఎదురుగా ప్రారంభింపబడమైనది.

ఫిల్ము నటునికి కారు ప్రమాదంలో గాయాలు

చిత్తూరు, సెప్టెం 29

ప్రఖ్యాత తమిళ సినిమా నటుడు శివాజీ గణేశన్ మరియు గుర్రం చెంగుతూరుమండి కారులో వస్తుండగా కారు ఒకచెట్టుకు ఢీకొనడంవలన ప్రమాదం సంభవించినది. వారు స్వల్పగాయాలతో బయటపడినారు. వలయనీరు ప్రభుత్వ ఆసుపత్రిలో వారికి ప్రథమచికిత్స ఒసంగబడింది. తరువాత వారుమరో కారులో మద్రాసు చేరుకొన్నారు.

ఉన్‌లాప్

పారిశ్రామిక ఉత్పన్నములు

వీ బెల్టులు

ట్రాన్స్‌మిషన్ బెల్టులు

కన్వేయర్ బెల్టులు

దీర్ఘమైన పొడుగాటి బ్రెయిడెడ్ హోసులు

భారతీయ పరిశ్రమకు సేవచేస్తున్నాయి

DRAX-13A T6

స్టాకిస్టులు:

బాట్లిబాయ్ & కంపెని (హైద్రాబాదు) లిమిటెడ్.

రాష్ట్రపతి రోడ్ సికింద్రాబాద్

మన్నవసం॥ నిజ భాద్రపద శు॥ 10 రా. 1-48 పూ॥ తె. 5-42 శ. వ. 11-51 ఉ॥; 1 23 వరకు.

రెంటికీ భేదం

వాస్తవమైన పరిస్థితిని మనం తెలుసుకుంటే, శ్రీమంతుని దశలోకంటె పేద స్థితిలోనే యెక్కువ సుఖంగా వుండగలము. శ్రీమంతునిదశలో ఆత్మ సంతృప్తి వుండదు. అది మనకు వద్దనే వద్దు.

—వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 4280

1955 సెప్టెంబరు 30 శుక్రవారము

రాష్ట్రాల పునర్నిర్మాణం

రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘ నివేదిక ఒకటి రెండు రోజుల్లో కేంద్ర ప్రభుత్వానికి సమర్పించబడనున్నది. ఈ లేదీ సమీపిస్తున్న కొలది ఏకభాషా రాష్ట్రాలు కోరే వారిలో ఆతురత అధికమగుచున్నట్లు కానవస్తున్నది. కొన్ని వర్గాలు ఆందోళనకూడ జెందుచున్నట్లు వ్యక్తమగుచున్నది. ఇట్టి అభిప్రాయాలు గల వారికి సమాధానము చెప్పి అన్ని విషయాలను స్పష్టపరచుటకై పండిత నెహ్రూ ఒక పత్రికా సమావేశాన్ని జరిపి రాష్ట్రాల పునర్నిర్మాణానికి సంబంధించిన అంశాలు అందులో ప్రస్తావించిరి.

రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘంపై తమ ప్రభావం వేసి తమ అభిప్రాయాలకు అనుకూలమైనసిఫారసుల చేయించుకొనుచున్నారని చెప్పుట అర్థరహితము. ఈ సంఘం సిఫారసులను అమలుపరచే అధికారం ప్రభుత్వానికే వుండగా యిట్టి ప్రయత్నం అవసరంలేదని, యిట్టి విమర్శలు చేయువారు గ్రహించవలెను. తమ అభిప్రాయాన్ని ఖండితంగా వెల్లడించే ధైర్యం, తత్ పరిణామాల నెదుర్కొనే శక్తి పండితనెహ్రూకున్నవి. అంతేగాక నిజాయితీగల సంఘ సభ్యులపై అనుమానపడుట కెంతమాత్రం తావులేదు.

రాష్ట్రాల పునర్నిర్మాణసంఘ నివేదిక వెంటనే ప్రచురింపబడుననియు, దాని సిఫారసులపై ప్రభుత్వం సత్వర నిర్ణయాలు గైకొనగలదనియు పండిత నెహ్రూ తెలియజేసిరి. ఈ విషయంలో అన్ని స్టేటు ప్రభుత్వాలు సహకరిస్తే అలస్యానికి కారణముండబోదు. అంతిమ నిర్ణయానికి వచ్చుటకు పూర్వంనివేదికపై స్టేటు ప్రభుత్వాల అభిప్రాయాలనుకోరే సూచన కానవస్తున్నది. కాంగ్రెసు కార్యవర్గంకూడ యీ నివేదికపై త్వరలో సమీక్ష జరుపుటకై కార్యవర్గ సమావేశాన్ని యేర్పాటు చేసింది. ఇదంతా పరిశీలిస్తే సాధ్యమైనంత త్వరగా అంతిమ నిర్ణయాలకువచ్చి వానిని ఆచరణలోపెట్టి మెధ్యూల్ ప్రకారమే యెన్నికలు జరిపించబడునని తెలియగలదు.

రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘ సభ్యులు యేకగ్రీవాభిప్రాయంతో గావించిన సిఫారసులు తుచ తప్పకుండా ప్రభుత్వంచే ఆమోదింపబడవచ్చును. కాని సిఫారసులు వెలువడేవరకు నిర్ధారణగా యే విషయం చెప్పలేమని పండిత నెహ్రూ స్పష్టపరచిరి. నాయకులందరు పండిత నెహ్రూ విధానాన్నే అవలంబించుట మిక్కిలిఅవసరం. పాకిస్తాన్‌లో పశ్చిమ పాకిస్తాన్ యేకీకరణ సమస్యవలె మన ఆంతరంగిక సమస్య తీవ్రరూపాన్ని దాల్చగూడదు. మనం ప్రజాస్వామ్య ప్రారంభదశలోనున్నామంటే అనుభవం గడించుచున్నాము. అది వృధా కాగూడదు.

సంయుక్త మహారాష్ట్ర పరిషత్తు కేంద్ర కార్యవర్గంవారు సిఫారసులు వెలువడగానే వానిపై ఆలోచనలు జరుపనున్నారు. మరాత్వాడా ప్రాంతీయ కమిటీ వారున్నూ నాందేడులో మంతనాలు జరుపుతారట. అభిప్రాయాలు అందరు తెలియజేయవచ్చును కాని పెద్దపెట్టున ఆందోళన లేవదీసే అభిప్రాయంమాత్రం ప్రజా మోదాన్ని బడయజాలదు. ఉద్రేకాలు అణంచుకొని యీ సమస్యను ప్రశాంత వాతావరణంలో ఆలోచించుట అవసరం.

కేంద్ర సాంఘిక సంక్షేమ సంఘం

ప్లానింగ్ కమిషన్‌చే రు. 15కోట్ల కేటాయింపు

హైద్రాబాద్, సెప్టెం 28

తన అఖిలభారత పర్యటన సందర్భములో ప్రస్తుతం హయిద్రాబాదు వచ్చియున్న కేంద్ర సాంఘిక సంక్షేమ సంఘసభ్యురాలు శ్రీమతి జరీనా కరీంబాయి పత్రికా విశేషములతో మాట్లాడుచు ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ప్లానింగ్ కమిషన్ కేంద్ర సంక్షేమ సంఘానికి రు. 15 కోట్లను కేటాయించినట్లు పేర్కొన్నారు.

ఈ సంఘం ప్రాజెక్టులపై రు. 10 కోట్లు, అనాథశరణాలయాలు, అనుకూలురులకు రుణాలు, స్త్రీలపర్యవేక్షణలు మున్నగు ప్రణాళికలకు రు. 5 కోట్లు ఖర్చుచేయజానికి సంఘం నిర్ణయించినది.

కాకు రుణంతవరకు మైసూరు, పుదుచ్చేరి, కూర్గు, తిరువాన్కూరు-కొచ్చిన్ రాష్ట్రాలలో పర్యటించి అక్కడి సంక్షేమ సంఘాలను పరిశీలించినట్లు ఆమె అన్నారు. ఆ సంఘాలన్నీ చాలమంచి పనిచేస్తున్నవని, శ్రీమతివిజయలక్ష్మీ పండిత్ అధ్యక్షురాలుగా మున్న హయిద్రాబాదు శాఖకూడ పురోగమిస్తున్నదని ఆమె అన్నారు.

శ్రీమతి జరీనా కరీంబాయి గౌరవార్థం నేడు సాయంత్రం శ్రీమతి మేల్కోటే విందు చేసింది.

చేతివనుల వారోత్సవం

మహబూబ్‌నగర్, సెప్టెం 28

చేతివనుల వారోత్సవాల సందర్భములో సెప్టెంబరు 24 వ తేదీన మునిసిపల్ భవనంలో ఒకసమావేశం జరిగింది. కలక్టర్ శ్రీ జి.ఎస్. శ్రీనివాసన్ అధ్యక్షత వహించారు.

శ్రీమతి కమలాదేవి ఛట్టోపాధ్యాయ పంపించినవేదికను చదువడంతో కార్యక్రమం ప్రారంభమయింది.

కలక్టర్ తనప్రసంగంలో జిల్లాలోని కుటీర మరియు లఘుపరిశ్రమలను ప్రస్తావించి ఇతర పరిశ్రమలను ప్రారంభించడానికి ముడిపదార్థములు అందుబాటులో ఉన్నవని, మంచిప్రయత్నాలతో వాటి పరిస్థితిని పెంపొందించుకో వచ్చునని అన్నారు. ద్వితీయపంచవర్ష ప్రణాళికలో కుటీర మరియు చిన్నపరిశ్రమలకు ముఖ్యస్థానముండు లదనిఆయనన్నారు.

కలక్టర్ తరువాత ప్రారంభోత్సవం చేసిన ప్రదర్శనాన్ని అధికారులు [illegible] టెడ్ ఫోటులు 1, స్వతంత్రులు [illegible] స్థానాలు గెలుచుకొన్నారు [illegible]

ఐరోపా భద్రతా ఒడంబడిక

జర్మనీ ఏకీకరణకే ప్రాధాన్యం

న్యూఢిల్లీ, సెప్టెం 28

ఐరోపా భద్రతాప్రణాళికలో జర్మనీ ఏకీకరణకు తాము ప్రాధాన్యం యిస్తామని పశ్చిమరాజ్యాల విదేశ మంత్రులు మున్ముందు ఇక్కడ జరుగనున్న సమావేశానంతరము నేడు ప్రకటించారు.

ఈ సమావేశములో పశ్చిమ జర్మనీ విదేశమంత్రి హీన్‌రిచ్. వాన్ బ్రెంటానోకూడ పాల్గొన్నారు. జెనీవాలో జరుగనున్న నాలుగు అగ్రరాజ్యాల విదేశమంత్రుల సమావేశ ఏర్పాట్లకు ఈసమావేశము దర్శించినది.

ఫ్రాన్స్, బ్రిటన్, అమెరికా విదేశాంగమంత్రులు నిన్న, నేడు ఈ విషయమై సమావేశాలుజరిపి విడుదలచేసిన ప్రకటనలో తమ అభిప్రాయాలన్నీ ఏకీభవించినవని పేర్కొన్నారు. జెనీవా సమావేశానికి ముందుగా ఉత్తర అట్లాంటిక్ కౌన్సిల్ ప్యారిస్ సమావేశములో యీకర అట్లాంటిక్ ఒడంబడిక రాజ్యాలతో సంప్రతింపులు జరుపజానికి ఏర్పాట్లు చేయబడుతున్నట్లు పేర్కొనబడింది.

నేటి చర్చలలో పశ్చిమ జర్మనీ విదేశవ్యవహారాల మంత్రి వాన్ బ్రెంటానోకూడ పాల్గొన్నట్లు ఈ ప్రకటన పేర్కొన్నది.

ఈమధ్యనుకు విదేశ వ్యవహారాల మంత్రులు సోవియట్ విదేశాంగ మంత్రి మాలటోవ్‌తో కలసి జెనీవాచర్చల విషయమై సంప్రతింపులు జరిపినట్లు కూడ ఆ ప్రకటన పేర్కొన్నది.

రాజకీయ ఖైదీల విడుదల

అర్జెంటైనా నూతన ప్రభుత్వ ఉత్తర్వు

బ్యూనోస్ ఐర్స్, సెప్టెం 28

అర్జెంటైనా నూతనప్రభుత్వం రాజకీయ ఖయిదీలను విడుదలచేస్తూ ఉత్తర్వుచేసింది.

ఈ ఉత్తర్వు మాజీ అధ్యక్షుడు పెరాన్ అధికారానికి వచ్చిన 1946 జూన్ 4వ తేదీనుండి జరిగిన రాజకీయ తదితర నేరస్తులందరికీ వర్తిస్తుంది.

అధిక వర్షాలకు ముగ్గురి మరణం

పూనాలో వంతెన కూలిపోయిన ఫలితం

పూనా, సెప్టెం 29

నిన్నరాత్రి అధికవర్షాలు పడటంవలన ముగ్గురు ప్రాణాల్ని పోగొట్టుకొన్నారు. ఖడక్వాస్లా నేషనల్ డిఫెన్స్ అకాడమీకి చెందిన మేజర్ కె-ఎస్- కోట్నీస్ 5, అతనిభార్య విజయలక్ష్మి కారులో వస్తుండగా ఒక బ్రిడ్జి కూలిపోవడంవలన వారు నీటిలో పడిపోయి కొట్టుకొనిపోయారు. ఆ కారులోనే ప్రయాణం చేస్తున్న మేజర్ కోట్నీస్ భార్య శరీరం మాత్రం నేటి ఉదయం కనిపించింది.

పూనా- కోత్రుడ్- ఖడక్వాస్లా రోడ్‌లోగల శ్రీ జి. ఆర్. దయోగిరికర్ బంగ్లావద్దగల ఈ బ్రిడ్జి యీవారములో యింతకు ముందువచ్చిన అధిక వర్షాలకు చెడిపోయింది.

జర్మన్ ఖైదీల విడుదల

సోవియట్ ప్రభుత్వ నిర్ణయం

మాస్కో, సెప్టెం 29

సోవియట్ ఖైదీలుగానున్న 8,877 మంది జర్మన్ పౌరుల్ని విడిచిపెట్టి వారిని తూర్పు, పశ్చిమ జర్మనీలకు పంపించివేయడానికి సోవియట్ యూనియన్ నిర్ణయించినది.

తూర్పు మరియు పశ్చిమ జర్మన్ ప్రభుత్వాల కోరికపై ఈ నిర్ణయం గైకొనబడినట్లు 'ఇజ్వెస్టియా' పత్రిక ప్రకటించినది. మరో 749మంది జర్మన్ ఖైదీలు యింకనూ రష్యాలో ఉన్నారు.

మద్రాసు కార్పొరేషన్ కౌన్సిల్ ఎన్నికలు

మద్రాసు, సెప్టెం 29

మద్రాసు కార్పొరేషన్ కౌన్సిల్ ఎన్నికలలో యింతవరకు కాంగ్రెసుకు 28 స్థానాలు లభించినవి. ఇంతవరకు వెల్లడిఅయిన ఫలితాలలో కాంగ్రెసు 28, ప్రజాసోషలిస్టు 2, స్వతంత్రులు 1 స్థానాలు గెలుచుకొన్నారు.

ప్రజల నైతిక స్థాయిని పెంపొందించాలి

వైస్‌ఛాన్సలర్ డా॥ భగవంతం విజ్ఞప్తి

హయిద్రాబాద్, సెప్టెం 29

ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ డా॥ సూరిభగవంతం గారు నిన్న సాయంత్రము హయిద్రాబాదు రోటరీక్లబ్ ఆరవ వార్షికోత్సవములో ప్రసంగిస్తూ ప్రజలనైతికస్థాయి దిగజారి పోతుండజానికి విచారాన్ని వెలిబుచ్చారు.

భారతీయులుగా తాము తమ మహోన్నతమయిన సాంప్రదాయాలకు గర్విస్తున్నామని ఆయనన్నారు. బుద్ధునిగ్రీకుండి గాంధీజీవరకు కాలం మారడంతో ప్రపంచం పూర్తిగా మారిపోయినట్లు ఆయన పేర్కొన్నారు. "పొరుగువారిని ప్రేమించు" అనే ప్రాచీనులు ఆచరించిన సూత్రం నేడు కేవలం నినాదంఅయిపోయింది.

ప్రజలు భగవంతుని సృష్టికి సిగ్గుపడుటము వలన వారు భగవంతున్ని చూడలేకపోయారని తనమిత్రుడొకరు తనకు ఒకప్పుడు చెప్పినట్లు ఆయన ప్రస్తావించారు.

శాస్త్రం మానవజాతి జీవితకాలం కొంతవరకు తోడ్పడుతుందని ఆయన అన్నారు.

వైస్‌ఛాన్సలర్ విశ్వవిద్యాలయ ప్రణాళిక సమర్థిస్తూ వారిపై అనేకమంది దురభిప్రాయం కలిగినట్లు తెలుస్తున్నది. మొత్తం అంతా పిచ్చిపుయమని చెప్పివేయడం సరిగాదు. వారు కూడ మానవులే.

విశ్వవిద్యాలయాలలోనున్నతస్థాయిని ప్రస్తావించి విశ్వవిద్యాలయాలను మునిసిపాలిటీలతో సమానమని పరిగణించరాదని డా॥ భగవంతము అన్నారు. ప్రజలు తాము పొందదగిన పౌరసౌకర్యాలను పొందాలి. విశ్వవిద్యాలయాల విషయములో అదిచేరు. అవి ప్రజలుకోరిన విద్యాబోధనను చేయవు. వారు ఉన్నతస్థాయిని నిలుపుతూ ప్రజలస్థాయిని హెచ్చింపవలె. అదే విధంగా ప్రజాస్వామ్య సంస్థలవలెనే విశ్వవిద్యాలయాలు ప్రజలచే నిర్వహింపబడలేవు.

రోటరీ ఉన్నతాదర్శాలను ఆచరించి ప్రజల నైతికస్థాయిని పెంపొందించవలసిందిగా డా॥ భగవంతం రోటరీయన్లను ఉద్బోధించారు.

రోటరీక్లబ్ అధ్యక్షుడు జస్టిస్ వైస్‌ఛాన్సలర్‌ను పరిచయంచేస్తూ ఆయన సమర్థవంతమైన విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులలో ఆయన పలుకు బడిన ప్రస్తావించారు.

ఈ వార్షికోత్సవాలకు హాజరయిన వారిలో పబ్లిక్ వర్క్స్, కార్మిక శాఖల మంత్రి డా॥ జి. ఎస్. మేల్కోటే కూడ ఉన్నారు.

వేరుసెనగ పెంకులతో చిత్రపటం

కాక్సనూర్ మాంట్రెక్స్, సెప్టెం 29

వేరుసెనగ పెంకులతో తయారు చేయబడిన మహాత్మాగాంధీ చిత్రపటం భారతీయ గ్రంథకర్త జి. నీంద్ర కుమార్ చేసిన నైతిక పునరుజ్జీవన సమితికి సమర్పించబడింది.

ఈ చిత్రం ఎట్టిరంగులూ లేకుండా నిరాడంబరంగా చేయబడింది. పూర్తిగా తెల్లనిరంగు మరియు గోధుమవర్ణం యివ్వడానికిగాను వేరుసెనగతొక్కలు కాల్చబడినవి.

ఎం. ఆర్. వి. నాయకుడు జా॥ ఫ్రాంకు బాబుగా తరఫున పీటర్ బోవర్డు ఈచిత్రాన్ని స్వీకరించారు.

హైద్రాబాద్‌లో స్టేడియం ఆవశ్యకత

హయిద్రాబాద్, సెప్టెం 29

హయిద్రాబాద్ రాష్ట్ర మల్లయుద్ధ సంఘ కార్యదర్శి జా॥ ఎస్. ఏ పిసోల్కర్ ఒక ప్రకటనచేస్తూ అహ్మద్‌నగర్, జబల్‌పూర్ మున్నగు చిన్న నగరాలలో స్టేడియంలు ఉన్నప్పుడు హయిద్రాబాద్‌లాటి పెద్ద నగరంలో దానిని ఏర్పాటు చేయజానికి ప్రయత్నాలు జరుగనందులకు విచారాన్ని వ్యక్తపరిచారు. ప్రభుత్వంగాని మునిసిపాలిటీగాని ఈవిషయంలో తగువర్యాలు గైకొనడంలేదు.

ఆటలపోటీలకు వెదురులతో కల్పిత స్టేడియంలు నిర్మించబడుతున్నాయని. వీటికిపెట్టే ఖర్చుతో శాశ్వతస్టేడియం నిర్మించడం అన్నివిధాలా శ్రేయస్కరమని ఆయనన్నారు. ఈ విషయమై తాము త్వరలో అన్ని క్రీడా సంస్థల ప్రతినిధుల్ని సమావేశపరుస్తున్నానని డా॥ పిసోల్కర్ అ[illegible]

శాసనసభ ప్రశ్నోత్తరాలు

హయిద్రాబాద్, సెప్టెం 28

ముఖ్యమంత్రి శ్రీ బి. రామకృష్ణారావుగారు నేడు రాష్ట్ర శాసనసభలో ఒకప్రశ్నకు సమాధానమిస్తూ, రాయచూర్ జిల్లా గదిగావలి తాలూకా కమ్యూనిటీ ప్రాజెక్టుకు చీఫ్ సోషల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పదవియేమీ మంజూరు చేయబడలేదన్నారు.

తుంగభద్ర కమ్యూనిటీ ప్రాజెక్టులో ప్రస్తుతం నలుగురు సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్లు పనిచేస్తున్నారని ముఖ్యమంత్రిఅన్నారు. ములుగుబ్లాక్‌లో ఒక సాంఘిక విద్యానిర్వాహకుడున్నాడు. మిగిలిన కమ్యూనిటీప్రాజెక్టు ప్రాంతాలలో ఒక్కొక్కరుకు ఇరువురు చొప్పున సాంఘిక విద్యానిర్వాహకులు ఉన్నారు. తుంగభద్ర కమ్యూనిటీ ప్రాజెక్టువద్ద పనిచేస్తున్న నలుగురు సాంఘిక విద్యానిర్వాహకులలో ముగ్గురికి స్థానిక భాష కన్నడంవచ్చు. 4 వ వారిని త్వరలో బదిలీ చేస్తారు.

జిల్లాలలో ప్రణాళికలు

ముఖ్యమంత్రి మరో ప్రశ్నకు సమాధానమిస్తూ ప్లానింగ్ కమిషన్ వారు ద్వితీయ పంచవర్షప్రణాళికకు మంజూరు చేసిన జాబితాలో జిల్లావారీగా మైనర్ ఇరిగేషన్ పనులకు ఇంకనూ కేటాయింపు జరగలేదనిఅన్నారు. అందువలన భద్రుంజిల్లా చెరువులు, భంటుల మరమ్మతులకు ఎంత కేటాయించినదీ ఇప్పుడే చెప్పజాలనన్నారు.

ట్రేడ్ యూనియన్ల రిజిస్ట్రీ

కార్మికశాఖమంత్రి శ్రీ ఎం.ఎస్ రాజలింగం ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ 1954-55 సంవత్సర కాలములో రాష్ట్రంలో 60 ట్రేడ్‌యూనియన్‌లు రిజిస్టర్ చేయబడినవని వాటి సభ్యత్వం 20 నుండి 1200 వరకు ఉన్నదని తెలిపారు.

అఫ్‌జల్ గంజ్ బ్రిడ్జి ప్రమాదం

పబ్లిక్ వర్క్స్‌మంత్రి జా॥ జి.ఎస్. మేల్కోటే శ్రీ సెండెం జాదుదేవ్ (పి-జి-ఎఫ్) అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఇటీవల అఫ్‌జల్‌గంజ్‌బ్రిడ్జి కూలిపోయిముగ్గురుమరణించడం, అనేకమంది గాయపడడానికి దారితీసిన విషయాలు తెలిపారు.

ఈ విషయమై పూర్తిగా దర్యాప్తు చేయబడినదనీ, అనుకోకుండా జరిగిన సంఘటనేగాని ఎవరి నిర్లక్ష్యంవల్లనూ ఇది జరుగలేదనీ ఆయనన్నారు.

చనిపోయిన వారిపేర్లు ఉస్మాన్ షాహి మల్లయ్య, వెంకటస్వామి, జంగమల్ బాలరాజ్ అని పేర్కొన్నారు.

మల్లయ్య బంధువులకు రు. 3 వేలు, వెంకటస్వామి బంధువులకు రు. 3వేలు, బాలరాజ్ బంధువులకు రు. 12 వందలు నష్టపరిహారంగా చెల్లించబడినట్లాయన పేర్కొన్నారు.

భూదాన, సంపత్తి దాన ఉద్యమాలు

జయప్రదం చేయవలసిందిగా పౌరులకు విజ్ఞప్తి

హైద్రాబాద్, సెప్టెం 29

రాష్ట్ర భూదానయజ్ఞ సమితికన్వీనర్ శ్రీ ఉమ్మెత్తల శేషవరావు భూదాన మరియు సంపత్తిదానాలలో పాల్గొని ఈ ఉద్యమాలకు జయప్రదం చేయవలసిందిగా నేడు దేశ హితాభిలాషులందరికీ విజ్ఞప్తి చేశారు.

ఆచార్య భావే హైద్రాబాద్‌కు రాకుండటాన్ని ప్రస్తావించి ప్రతి వారూ తమ ఆస్తిలోని ఆరోవంతు భాగాన్ని సమాజానికి యివ్వాలని శ్రీ శేషవరావుగారన్నారు. భూదానం పవిత్రమైన ఉద్యమం. ప్రతివ్యక్తీ ఈఉద్యమంలో పాల్గొనవచ్చును. 1955 జనవరిలో వినోబాజీ వచ్చేలోగా ఒక లక్ష ఎకరాలు భూమి, 10,000 సంపత్తిదాన పత్రాలను సేకరించాలని సమితి నిర్ణయించినది. హయిద్రాబాద్ రాష్ట్రంలో 15000కు పైగా పెద్ద భూస్వాములున్నారు. వారినవకారం లభ్యమైతే లక్ష ఎకరాలభూమి సేకరించబడగలదు.

శ్రీశేషవరావుగారు తమ ప్రకటనను యిలా ముగించారు. మనం స్వతంత్ర భారతావనిలోని పౌరులం కావాలంటే మనకు ఎంత ఉన్నదనే విషయంగాక, నాగరిక దేశానికి ఏమి చేయాలనే విషయాన్ని గురించి ఆలోచించాలి. సమాజంలో అట్టి మార్పుకు కలిగించడానికి

చిత్ర సమీక్ష

ఇన్సానియత్

సినీ ప్రేక్షకులు కొంతకాలంగా ఆతృతతో ఎదురుచూస్తున్న జెమినీ వారి "ఇన్సానియత్" చిత్రం గురువారం ఉదయం ఇబ్రహీమ్ మహల్‌లో ప్రివ్యూ యివ్వబడింది.

కొన్ని సంవత్సరాల క్రితం తెలుగులో శ్రీ బి.వి.నరసింహారావు ప్రొడక్షన్స్‌వారు నిర్మించిన "వల్లెటూరిపిల్ల" కథనేయథాతథంగా యిందు చిత్రించారు. తెలుగు సినీ ప్రేక్షకులకు పరిచితమైన ఆకథ హాలీవుడ్‌నుండి తీసుకొనివచ్చిన కోతి తార ప్రవేశంతో కొంతమార్పుకుగురి అయినది.

మానవత్వాన్ని కలిగిఉండటంఉత్తమలక్షణమని అది కలహాలు, దురహంకారాలను తగిన్న ఆయుధమని నమ్మే వల్లెటూరి ప్రజలజీవితంలో శక్తి, దౌర్జన్యాలే ప్రధానమని భావించిన క్రూరరాజు ప్రవేశించడం, తరువాత గ్రామస్థులశక్తికి జాసోహమని వాస్తవమైన శక్తినిగుర్తించడం ఈకథాంశం.

జెమినీవారు లక్షల వ్యయంతో, బ్రహ్మాండమైన సెట్టింగులు, ఆకర్షణైన పాటలు, నృత్యాలతో, హిందీ కారాగణంలో ప్రముఖులైన నటీనటులతో ఈకథను చిత్రీకరించారు.

పరోపకారంలో ప్రాణాన్ని సహితం సమర్పించిన ఉదాత్త శీలంగల మోటు (వల్లెటూరి) యువకుడు మంగల్‌గా దిలీప్‌కుమార్ తొలుత క్రూరరాజు శ్రేష్ఠిగా దుర్మార్గుడుగా వర్తించిన గ్రామస్థుల మానవత్వాన్ని అవగాహన చేసుకొని వారిలో ఒకరై వారికి సైనిక శిక్షణయిచ్చి మెరుగుపెట్టిన యువకుడుగా దేవ్ ఆనంద్ దోపిడీలు చేసే క్రూరరాజు శ్రేష్ఠిన్ పక్షమార్గానికి కారణమైన మంగల్ బాల్యస్నేహితురాలు దుర్గగా బీనారాయ్, గ్రామాలను కొల్లగొట్టడంతో ఆనందించే క్రూరరాజు జంగూరగా జయంత్, అతని మార్గాంతరుగా జైరాజ్, వైద్యుడుగా కె. మూర్, తళుక్కుగా నటించారు- తెలుగుచిత్రం "వల్లెటూరిపిల్ల" లోని నాగేశ్వరరావు, ఎస్-టి- రామారావు, అంజలీదేవిలకంటె దిలీప్‌కుమార్, దేవ్ ఆనంద్, బీనారాయ్ ఉత్తమ నటనను ప్రదర్శించారు- ఇంకనూ విజయలక్ష్మి శోభనా సమర్థ, ఇంద్రప్రసాద్, మోహనా మున్నగువారుకూడ తమ తమ పాత్రల్ని బాగుగా పోషించారు.

హాస్యనటుడు ఆగా, కోతి తార "జీప్సీ" సమ్మేళనం చిత్రానికి దక్కని వినోదాన్ని చేకూర్చినది. మాటలు రాకపోవడం మినహా జిప్సీ మనుషులవలె అన్ని పనులన్నీ నిర్వహించి ప్రేక్షకుల్ని విశేషంగా ఆకర్షించినది. కోతిని ప్రవేశపెట్టడం కథకు మరింత పట్టును కలిగించి కేవలం వినోదానికేగాక కథలో కొన్ని ప్రయోజనాలను కూడ చేకూర్చినది.

శ్రీ సి.రామచంద్ర సంగీతం చిత్రానికి చాల శోభను చేకూర్చినది. నిర్మాత శ్రీ ఎస్. ఎస్. వాసన్ దర్శకత్వం చిత్రానికి మెరుగుపెట్టింది. కథాగమనంలోనూ సాంకేతికంగానూ అక్కడక్కడ కొన్ని లోపాలు పొడగట్టినా వినోద చిత్రంగా "ఇన్సానియత్" ప్రేక్షకుల్ని ఎక్కువగా ఆకర్షిస్తుందనడంలో సందేహంలేదు.

ఈ చిత్రం నేటినుండి హయిద్రాబాద్ "ఇబ్రహీమ్ మహల్" 'కపుల్' టాకీసులలోనూ, సికింద్రాబాద్ "స్లాలా"లోనూ విడుదల చేయబడుతున్నది.

గాంధీ జయంతి రోజున మాంసపు దుకాణాల మూసివేత

హైద్రాబాద్, సెప్టెం 29

హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నేడొక పత్రికా ప్రకటనలో యిలా పేర్కొన్నది.

'1955 అక్టోబరు 2వ తేదీన మహాత్మాగాంధీ జయంతి సందర్భంలో రాజనగరు, అంబర్‌పేటల లోని కసాయి గృహాలు మూసివేయబడుతాయి. కార్పొరేషన్ పరిధులలోఉండియున్న చిల్లర మాంసపు దుకాణాలు కూడ మూసివేయబడుతాయి. ఈ విషయంలో ప్రజలు హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌తో సహకరించాలని కోరబడుతున్నారు. ఈ ఉత్తర్వును ఉల్లంఘించిన వారిపై తీవ్రదర్యాప్తు గైకొనబడుతుంది.

సెంట్రల్ రైల్వే టెండరు

చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, సెంట్రల్ రైల్వే, విక్టోరియా టెర్మినస్, బొంబాయివారు గ్వాలియర్, ఇద్దెలా, పూణా, అహమద్‌నగర్, కాజీపేట్, సికింద్రాబాద్, డాక్‌యార్డు రోడ్, మూర్తజాపూర్, మరియుజాన్పేడ్డియో స్టేషన్లవద్దనెలకొల్పబడిన స్టాఫ్ వసతి గృహములలో విద్యుచ్ఛక్తి పరికర పెట్టుటకుగాను స్కీల్డు టెండర్లను కోరుచున్నారు. టెండరు స్కీల్డు కవరులోపెట్టి కవరుమీద "గ్వాలియర్, ఇద్దెలా, పూణా, అహమద్‌నగర్, కాజీపేట, సికింద్రాబాద్, డాక్‌యార్డురోడ్, మూర్తజాపూర్, జాన్పేడ్డియో స్టేషన్లవద్ద నెలకొల్పబడిన స్టాఫ్ వసతి గృహములలో విద్యుచ్ఛక్తి పరికర పెట్టుటకుగాను టెండరు" అని వారిని సెంట్రల్ రైల్వే చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీయర్, బొంబాయి వారి మేరకి వారి కార్యాలయములో 1955 సం॥ అక్టోబరు 25 వ తేది సా॥ 3-0 గంటల వరకు అందునట్లు పంపవలెను. టెండర్లు అదేరోజున సాయంత్రము 3-0 గంటలకు తెరవబడును. టెండరు జాబ్లు ఏ ఒక్క స్టేషనులో పని కొరకుగాని లేదా వారి యిష్టమైనచో అన్ని స్టేషనులలో పనికొరకు కోటేషన్లు పెట్టుకొనవచ్చును.

టెండరు ఫారములు వివరములు మొదలైనవి ప్రతి స్టేషనుకు పెట్టు ఒక్కంటికి రు. 2/-/ నగదుగాని లే

ప్రభాత్ ప్రొడక్ట్స్ కంపెనీ
పోస్టు బాక్సు నెం. 111, లాంతరు 1.

ఏజంట్లు:- మోహన్ లైట్ ఏజన్సీ,
రవిశంకర్ నగర్, సాగర్ (M. P.)

దసరా పండుగ గురించి

కొత్త స్టాకు.

బనారస్, బెంగుళూరు, కంచి, గుంటూరు, గద్వాల్, కోయంబుత్తూర్, సేలం మరియు అనేక పట్టణముల అన్ని విధములైన నూలు & సిల్కు చీరెలు. బ్లౌజులు, కణుములు, దోరుకును, మరియు బిన్నీ కోటింగ్ షర్టింగ్, ధోవతులు, వగైరా సరసమైనధరలకు లభించును.

యన్. నరసింలు. బట్టల దుకాణము.

(నీలకంఠం నరసింహులు)

(A.A) సుల్తాన్‌బజార్, గోకిదగ్గర, హైదరాబాద్-(ద)

ఆవడి కాంగ్రెసు పట్టణ నిర్మాణం

మద్రాసు ప్రభుత్వం రు. 4.8 లక్షలు ఖర్చుచేసిన వైనం

మద్రాసు, సెప్టెం 28

సత్యమూర్తినగర్ లో ఆవడి కాంగ్రెసు 'పట్టణ' నిర్మాణానికి మద్రాసు ప్రభుత్వం రు. 4.8 లక్షల్ని ఖర్చుచేసినట్లు ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు శాసన సభలో తెలియజేశారు. అందులో రు. 3.4 లక్షలు నగర కాంగ్రెసు కమిటీ రోడ్లు తదితరాలకు మున్సిపాలిటీకి యిచ్చిన గ్రాంటు.

ఇతర పార్టీలు అంతటి పెద్ద మహా సభల్ని ఏర్పాటు చేసినట్లు తనకు తెలియదని అయినా యితర పార్టీలు అట్టి మహాసభల్ని ఏర్పాటుచేస్తే అట్టి నదుపాయాలను కల్పించే విషయాన్ని పరిశీలిస్తామని మంత్రి అన్నారు.

కలకత్తా ఫ్యాక్టరీ భస్మీపటలం

కలకత్తా, సెప్టెం 29

నిన్న సాయంత్రం మానిక్‌టోల్లా ప్రాంతంలో అగ్ని ప్రమాదం సంభవించగా ఒకఫ్యాక్టరీ పూర్తిగా అహుతి అయిపోయింది. 4 ఇంజన్ల సహాయముతో అగ్నినిర్వాపకదళం ఈఅగ్నిని చల్లార్చడానికి అర్ధగంట పట్టింది.

నిప్పుకణాలు కాల ఎత్తుగా ఆకాశానికి ఎగరడంచూసి సమీపంలోనున్న రెండంతస్థుల మేడలోనున్నవారు భయభ్రాంతులై పోయారు. ఫైర్ బ్రిగేడ్ అధికారులలోని వారిని నిచ్చెన సహాయంతో రక్షించింది. ఈ సమయంలో క్రిందపడిన ముగ్గురు కాలి రక్త స్వల్పగాయాలు తగిలినవి.

నిర్విరామ సైక్లిస్టుకు ఘన సన్మానం

త్వరలో ఢిల్లీలో 12 రోజుల సైక్లింగ్‌కు ప్రయత్నిస్తాడట

హైద్రాబాద్, సెప్టెం 28

ఇటీవల హైద్రాబాద్‌లో 132 గంటల నిర్విరామ సైక్లింగ్ రికార్డును స్థాపించిన మలబార్ ఛాంపియన్ సైక్లిస్టు జోసఫ్‌ఫోలత్ నేటి సాయింత్రం నిజాంకళాశాల ఆవరణలో జరిగిన బహిరంగ సభలో ఘనమైన వీడ్కోలు యివ్వబడింది. మేయర్ శ్రీ మహబూబ్‌ఖాన్ అధ్యక్షత వహించారు.

పబ్లిక్ వర్క్స్, కార్మిక శాఖల మంత్రి డా॥ జి.ఎస్. మేల్కోటే జోసెఫ్‌కు అనేక ప్రజా సంస్థలు, వ్యక్తులు విరాళమిచ్చిన బహుమతులు-ధనరూపంలోనూ, వస్తురూపంలోనూ-సమర్పించారు.

హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ రు. 1000, ముఖ్యమంత్రి రు. 500, మేల్కోటే రు. 101 హైద్రాబాదు వర్తకసంఘం రు. 101 విరాళమిచ్చారు. మొత్తం రొక్కం రూపములోవచ్చిన విరాళాలు రు. 2,500 శ్రీ కొత్తూరు నీలయ్యగుప్త, ఉమర్ అబ్దుల్లాలు చెరో బంగారుపతకం యిచ్చారు.

"మిలాప్" మేనేజింగ్ ఎడిటర్ శ్రీ యుద్ధవీర్ ప్రసంగిస్తూ విక్టరీ ఆట పట్టంవద్ద జోసఫ్ ఆరు పగళ్ళు, 5 రాత్రులు నిర్విరామ సైక్లింగ్‌ను నిర్వహించిన తీరును వర్ణించారు. సైక్లిస్టు ఢిల్లీవెళ్ళి 12 రోజుల నిర్విరామ సైక్లింగ్‌ను జరుపుతాడని శ్రీ యుద్ధవీర్ అన్నారు. ఈ కృషిలో సఫలుడైతే నిర్విరామ సైక్లింగ్ ప్రదర్శన విశ్వదేశాలకు విదేశాలకు వెళుతాడు.

శ్రీ మహబూద్దీన్ అహ్మద్‌ఖాన్ ప్రసంగిస్తూ 132 గంటల సైక్లింగ్ రికార్డును స్థాపించడంద్వారా జోసఫ్ హైద్రాబాద్ ప్రజలలో అద్భుతమైన కైతన్యాన్ని కలిగించాడన్నారు. ఓర్పు పట్టుదలతో కఠినతరమైన పనిని చేయగలమనే విశ్వాసాన్ని అతడు భారత ప్రజలకు ప్రబోధించాడు.

డా॥ మేల్కోటే సైక్లిస్టును అభినందిస్తూ ఇంతవరకూ అనేకరంగాలలో చాలమంది భారతీయులు రికార్డులు నెలకొల్పారన్నారు. ఉదాహరణకు టెన్సింగ్ నార్గే ఎవరెస్టు పర్వతాన్ని ఎక్కిన రికార్డు నెలకొల్పాడు. నిర్విరామ సైక్లింగ్‌లో భారతీయుడు ఎంతటిరికార్డును స్థాపించగలడో జోసఫ్ ప్రదర్శించానికి తెలుపుతాడు. అతనిప్రతిపాదిత బిరోపా పర్యటన జయప్రదం కాగలదనే ఆశా భావాన్ని ఆయన వ్యక్తపరిచారు.

శ్రీ జి.దస్తగిరి వందన సమర్పణం చేశారు.

జనసమితుల ప్రధానానికి ముందు శ్రీ జోసఫ్ సైక్లింగ్‌లో తన నైపుణ్యాన్ని ప్రదర్శించాడు. సైకిల్ త్రొక్కుతూనే బట్టలుమార్చి స్నానం చేశాడు.

చార్మినార్‌నుండి ఊరేగింపు ప్రారంభమవుతుండగా స్థానిక స్వపరిపాలనామంత్రి ప్రసంగిస్తూ జోసఫ్ విజయాన్ని కాంక్షించారు. జోసఫ్‌ను ఓపెన్ కారులో కూర్చుండజేసి ఊరేగింపులో నిజాం కళాశాలకు తీసుకొని వచ్చారు.

భారతవైద్య సంఘ నగరశాఖ

హైద్రాబాద్, సెప్టెం 28

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హైద్రాబాద్ నగరశాఖ సర్వసభ్య సమావేశం సెప్టెంబర్ 25వ తేదీన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో జరిగింది. డా॥ బి.వి.నాయక్ అధ్యక్షత వహించారు.

1955-56 సంవత్సరానికి ఈ క్రింది కార్యవర్గం ఎన్నుకోబడింది:- అధ్యక్షుడు డా॥ కె. రంగాచార్యులు ఉపాధ్యక్షుడు, డా॥ గోపాలరావు, కార్యదర్శి డా॥ ఎం. వాసుదేవరావు, సంయుక్త కార్యదర్శులు డా॥ భండారి, డా॥ బోధర్దికర్, సభ్యులు డా॥బి.వి. నాయక్, డా॥ శంకరరావుజాధవ్, డా॥ ఎ. ఎస్. రాజుచందర్, డా॥ రణడె.

ఢిల్లీపీఠిలో ఎగిరే వస్తువు

న్యూఢిల్లీ, సెప్టెం 28

ఒక బచ్చని వస్తువు నేటి సాయింత్రం 6-30 గంటలకు శరవేగంతో చాలక్రిందుగా ఆకాశంలో ఎగిరిపోవడం పార్లమెంటు వీధిలోని ప్రజలకు కనబడింది.

ఈ వస్తువు తూర్పునుండి పశ్చిమదిశకు ఎగురుతూ ధ్వనిచేసింది. కొద్ది సెకండ్లలో అది అంతర్ధానమయింది.

రాష్ట్రంలోని ఇంజనీరింగ్ సంస్థలు

శైశవదశలో ఎదుర్కొంటున్న యిబ్బందులపై మెమోరాండం

హైద్రాబాద్, సెప్టెం 28

శ్రీయుతులు ముకుందదాస్ కులాని, శ్రీధరవాసుదేవనాయక్, దండు వెంకయ్య, బద్రినారాయణరథి, ఎన్. జి. బద్రూకా, జి. ఎల్ సంఘి ప్రభృతులతోకూడిన ఒక ప్రతినిధివర్గం నేడు ఆజామాబాద్‌లోని హైద్రాబాద్ టెక్నికల్ మరియు ఫార్మస్యూటికల్ వర్క్స్ కార్యాలయంలో రైల్వే పరికరాలసంఘ సభ్యుల్ని కలుసుకొన్నారు. ఈ సంఘంలో అధ్యక్షుడు శ్రీ జి. జి. ఖోటక్, సభ్యులు జి-ఆర్ దామోదరన్ పి. సి. కపూర్, డి-ఎం సేన్, కె. రాజుచంద్రన్, ఎస్. ఎస్. టాండన్ ఉన్నారు.

ఈ ప్రతినిధివర్గం రైల్వే పరికరాల కమిటీకి ఒక మెమోరాండం సమర్పిస్తూ హైద్రాబాద్ రాష్ట్రంలోని శైశవదశలోనున్న ఇంజనీరింగ్ సంస్థలు ఎదుర్కొంటున్న యిబ్బందుల్ని వివరించారు. రైల్వేల అవసరాల విషయమై కొంత అయినా తెలుసుకోవడానికి వీలుగా రైల్వే పరికరాల ప్రదర్శనం ఏర్పాటు చేయవలసిందని వారు కోరారు. స్టీలు ఫర్నేసును స్థాపించి అడ్వాన్సు ఆర్డర్లుయివ్వాల్సినఅవసరాన్ని కూడ వారు కోరారు.

నిన్న పరిశ్రమలకు సంబంధించి సంవత్సరక్రితం రాష్ట్ర ప్రభుత్వం ఒక సంఘాన్ని నెలకొల్పి బాధితుల ఆర్డర్లను పంపిణీ చేస్తుందని రైల్వే పరికరాల సంఘఅధ్యక్షుడు చెప్పినట్లు తెలుస్తున్నది.

ఈ పరికరాలలో కొన్ని టి తయారుచేయగల పరిశ్రమ ఉన్నప్పుడు అధమం 5 సంవత్సరాలవరకైనా ఆర్డరు యిచ్చే కోరికను పరిశీలించడానికి తాము సిద్ధమేనని అన్నారు.

బొంబాయి, కలకత్తా, ఢిల్లీలలో శాశ్వత ప్రదర్శనాలను ఏర్పాటుచేయాలని తాము ప్రభుత్వానికి సిఫార్సుచేయవచ్చునని ఆయన వెల్లడించారు.

డ్రామాలో డిప్లొమా కోర్సు

అణ్ణామలై విశ్వవిద్యాలయ సంకల్పం

అన్నామలై నగర్, సెప్టెం 29

డ్రామాలో డిప్లొమాను చారిత్రిక ఒక నూతన కోర్సు అన్నామలై విశ్వవిద్యాలయంలో ప్రవేశపెట్టబడుతుంది.

అన్నామలై విశ్వవిద్యాలయ అకడమిక్ కౌన్సిల్ నిన్న యిక్కడ సమావేశమై ఈ కోర్సు ప్రణాళికను ఆమోదించినది.

2వ మహత్తర వారం.

నారాయన్ అండ్ కం. వారి

'కనవనేకన్‌కండదైవం'

'పతియేప్రత్యక్ష దైవం'

తా॥ అంజలి- నాగయ్య- లలిత- గణేశన్.

చిత్రా టాకీస్ సికింద్రాబాదు.

నేడు 3 ఆటలు సా॥ 3-0, 6-30, 9-30, గం॥

Famous రాజశ్రీ రిలీజ్.

నేడే సా॥ 2-30 గం॥ గొప్ప విడుదల.

పాటలు, నృత్యములు, సాహసకృత్యములతోకూడి మిమ్ముల తన్మయులచేయు చిత్రము.

పహిద రెహమాన్ నృత్యములు:-

సారధి వారి **'రోజులు మారాయి'**

(తెలుగు)

తా: జానకి, నాగేశ్వరరావు, రేలంగి, సి యస్. ఆర్.

దర్శకత్వం- తాపి చాణక్య.

సాగర్ హయిద్రాబాదు.

నేడు 3 ఆటలు:- 2-30; 6-0; 9-30; గం॥

ఆల్ ఇండియా ఫిలిం కార్పొరేషన్ రిలీజ్.

VMA. 212

మీరు కొనే వనస్పతిలో ఇప్పుడు అదనముగా విటమిను కలదు

ప్రతి ఔన్సు 700 యూనిట్ల విటమిను 'ఏ'తో పుష్టికరముగా చేయబడినది—నేతిలో యిదే పరిమాణము విటమిను 'ఏ' కలదు

వనస్పతి మ్యాన్యుఫేక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారు యీ క్రింది ప్రకటన చేయుటకు సంతోషిస్తున్నారు:

ఈ సంఘ సభ్యులచే తయారుచేయబడుతున్న అన్ని మార్కుల వనస్పతి యిప్పుడు అదనపు విటమిను 'ఏ'తో పుష్టికరము చేయబడినది. దీని ప్రతి ఔన్సులో మొత్తము విటమిను 'ఏ' మంచి నేతిలో ఉన్నంత పరిమాణమునకు, 700 యింటర్‌నేషనల్ యూనిట్లకు ఎక్కువ చేయబడినది.

విటమిను 'ఏ' మీ దృష్టిని రక్షిస్తుంది, మామూలు చర్మరోగములు రాకుండా కాపాడుతుంది మరియు జలుబులు, అంటువ్యాధులు రాకుండా అడ్డుటలో సహకరిస్తుంది. కనుక యీ సంఘ సభ్యులు తయారుచేయుచున్న వనస్పతిని కొంటే మీకు ఉపయోగకరమైన వంటకు వాడే సాధనమే కాకుండా దివ్యమైన ఆహారపదార్థము లభిస్తోంది. ఇది మీ దబ్బుకి అధికముగా కిట్టుబాటు అగుటకు యింకా అభివృద్ధి చేయబడినది!

ఈ ప్రకటన క్రింద వనస్పతి మ్యాన్యుఫేక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాయొక్క సభ్యుల పేర్లు, వారు తయారుచేయుచున్న ముఖ్యమైన మార్కుల పేర్లు యీయబడినవి. ఈ ప్రసిద్ధిగాంచిన కంపెనీలు తయారుచేసిన వనస్పతినే ఎల్లప్పుడూ కొనండి.



మీరు వనస్పతి కొంటూ లాభదాయకమైన పని చేస్తున్నారు

ఇది శుద్ధమైన శాక నూనెలనుండి తయారైన ఆహార పదార్థము

నాణ్యత ప్రభుత్వముచే పరీక్షింపబడినది

వనస్పతి మ్యాన్యుఫేక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారిచే ప్రచురించబడినది

సభ్యులు	ముఖ్యమైన మార్కులు	సభ్యులు	ముఖ్యమైన మార్కులు
అహ్మద్ ఉమర్‌భాయ్	ఉమేదా	కుసుమ్ ప్రోడక్ట్స్ లిమిటెడ్	కుసుమ్
అమ్రిట్ వనస్పతి కంపెనీ లిమిటెడ్	గోల్డెన్ యారో	మార్గరీన్ & రిఫైనర్డ్ ఆయిల్స్ కంపెనీ లి.	ప్రకాశ్
అమ్మన్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్	నెఫ్రా	మెట్టూర్ కెమికల్ & ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లి.	కామధేను
బీరార్ ఆయిల్ ఇండస్ట్రీస్	వనవర	మోదీ వనస్పతి మ్యాన్యుఫేక్చరింగ్ కంపెనీ	కోబోకెమ
బీరార్ స్వదేశీ వనస్పతి	ఆనంద్	మోర్వి వెజిటబుల్ ప్రోడక్ట్స్ లిమిటెడ్	తుంపి
భారత్ వనస్పతి ప్రోడక్ట్స్ లిమిటెడ్	రేడియో	మైసూర్ వెజిటబుల్ ఆయిల్ ప్రోడక్ట్స్ లిమిటెడ్	రామండి
భావనగర్ వెజిటబుల్ ప్రోడక్ట్స్ లిమిటెడ్	ప్రభాత్	పాండ్యూర్ వెజిటబుల్ ప్రోడక్ట్స్ లిమిటెడ్	పబరాత్
బ్రహ్మపుత్ర వనస్పతినవర్ లిమిటెడ్	బిడి	రోహతాస్ ఇండస్ట్రీస్ లిమిటెడ్	హమమాన్
బి.సి.ఎమ్. వనస్పతి మ్యాన్యుఫేక్చరింగ్ వర్క్స్	హమోమల్	ఎస్. జి. వెజిటబుల్ ప్రోడక్ట్స్	గోపాల్
కంపెనీయాడిక్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్	ఓకె	స్నో వైట్ ఫుడ్ ప్రోడక్ట్స్ కంపెనీ లిమిటెడ్	బిలూన్
కంపెనీ కోర్డ్ ఫుడ్ ప్రోడక్ట్స్ లిమిటెడ్	అశోకా	వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్	గ్రేస్
గణేశ్ స్టోర్ మిల్స్ కంపెనీ లిమిటెడ్	వన్ క్యాబిడి	శాకా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్	పకాన్
హిందూస్తాన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్	రసోయి	తుంగభద్రా ఇండస్ట్రీస్ లిమిటెడ్	తుషార్
హిందూస్తాన్ వనస్పతి మ్యాన్యుఫేక్చరింగ్ కంపెనీ లి.	డాల్డా	వెజిటబుల్ ప్రోడక్ట్స్ లిమిటెడ్	ప్రభాత్
ఇండియన్ వెజిటబుల్ ప్రోడక్ట్స్ లిమిటెడ్	లయన్	వెజిటబుల్ ఫిబమిన్ ఫుడ్స్ కంపెనీ లిమిటెడ్	విటగి
జగదీశ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్	అతుల్	వెస్టరన్ ఇండియా వెజిటబుల్ ప్రోడక్ట్స్ లి.	వన్‌ప్లవర్
కథియవార్ ఇండస్ట్రీస్ లిమిటెడ్	—		

10వ మహత్తర వారము

ఇంపైన సంగీతము సొంపైన నృత్యములలోనిండిన అద్భుత చిత్రము.

ఫిలిమ్‌స్థాన్ వారి

"ముసీంజి"

తా॥ నళినిజయవంత్, దేవానంద్, నిరువరాయ్, ప్రాణ్.

దర్శకత్వం: సుబోధ్ ముఖర్జి. సంగీతం: యస్. డి. బర్మన్.

నేడు 3 ఆటలు

సా॥ 3-30, 6-30, 9-30, గం॥

అశోక్ పుల్లీబావులి, హైద్రాబాద్.

Trupix

8వ మహత్తర వారం

సాధనా వారి

'సంతానం' (తెలుగు)

తారలు:- సావిత్రి, నాగేశ్వరరావు, యస్.వి. రంగారావు, రేలంగి, శ్రీరంజని, చలం, అమర్‌నాథ్.

సాగర్ రాజేశ్వర్ రాజరాజేశ్వరి

హైద్రాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

నేడు 3 ఆటలు: 2-30, 6-0, 9-30 గం॥

ఆలిండియా ఫిలిమ్ కార్పొరేషన్ రిలీజ్.

Cima.



6వ సంయుక్త వారం

అందమును ప్రేమించి హాని పొందిన అద్భుత గాథ.

సాహసకృత్యములు, అద్భుత ఘట్టములు, సంగీతములో నిండిన చిత్రము,

యన్. సి. ఫిలిమ్స్ వారి

'మస్తకలందర్'

తా॥ షకీల్, మహిపాల్, రమేష్‌ఠాకూర్, నూర్, హెలెన్; నాజ్, తివారి, జానీవాల్కర్.

దర్శకత్వం: కేదార్‌కపూర్. సంగీతము: హన్సరాజ్ భెహల్.

రాయల్ హైద్రాబాద్. మినర్వా సికింద్రాబాద్. క్రిష్ణా హైద్రాబాద్.

మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్.

Screen:

రేడియో

హైదరాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)
శనివారం, అక్టోబర్ 1

ఉ॥ 6-50 *సుప్రభాత్ (భ), 6-55 కార్యక్రమ వివరణ 7-00 తె. వా, 7-15 ఎస్. రామకృష్ణఅయ్యర్, 7-45 రఘువీర్ సింగ్: భజన్, 8-00ఆం.వా, 8-15 హిం.వా, 8-30 కీ త్, 8-45 స్పెయిన్ హుపేన్: సారంగి-అసావేరి, 1-00 *ప్రసారసమాప్తి.

మ॥ 12-30 *రాగిణి సంగీత్ (రికా) 12-50 మ.వా, 1-00 ఎస్ రామకృష్ణ అయ్యర్, 1-30 వాద్యసంగీత్ (రికా) 9-50 తె.వా, 2-00 *ప్రసారసమాప్తి.

సా॥ 5-30 *కీ తా వళి, ఆర్. సుబ్బరాయుడు, 5-45 టి. సూర్యకుమారి (రికా), 6-00 కన్నడ కార్యక్రమం 6-30 కీర్తనాధారి (రికా), 6-10స్థానిక వర్తకులకు, 6-45 గ్రామసీమ కీ తా వళి: ఆర్. సుబ్బరాయుడు, 7-00 తె.వా, 7-15 గ్రామసీమ అని విసెంట్ ప్రసంగము (శుద్ధాసుబుంతి రిలే), వివరణీయ వార్తలు, అభిప్రాయాలు, జాతీయ భారతి: వాతావరణము, 7-45 క.వా, 8.00 హయిద్రాబాద్‌లో వ్యవసాయ మార్కెటింగ్: పరీదుద్దీన్ ప్రసంగము, 8-15 కీర్త్, 8-30 అనిబిసెంట్ దివ్య జ్ఞాన ప్రసంగం (హిందీ) (ఢిల్లీనుండి రిలే), 8-45 కీర్త్, 9-00 ఆం.వా, 9-15 ఉ.వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే) శ్రీ శ్రీ య సంగీతము. కె.జి. కిరే, ఎస్.పి.ఆర్. భట్, 11-00*ప్ర సా ర సమాప్తి.

భూదానోద్యమం

గాంధీ జయంతినాడు తెలంగాణలో కార్యక్రమాలు

హైదరాబాదు, సెప్టెం 29

హయిదరాబాదు నగరం, తెలంగాణ జిల్లాలలో గాంధీజయంతి ఉత్సవాలను జరుపడానికి హయిద్రాబాదు రాష్ట్ర భూదాన యజ్ఞసమితి విస్తృత కార్యక్రమాన్ని తయారుచేసింది.

వరంగల్ జిల్లాలో జిల్లాసమితి కన్వీనర్ శ్రీ తిరుపతిరెడ్డి, నర్సయ్య, రామాచారిగారలు వరంగల్ తాలూకా గ్రామాలలో పర్యటిస్తున్నారు.

అదేవిధంగా మహబూబ్‌నగరం తాలూకాలో శ్రీ వెంకటరెడ్డి, డా॥ గోపాలరావు తదితరులు పర్యటిస్తున్నారు- పాఖాలలో శ్రీ ఎ లక్ష్మారెడ్డి,తదితరులు,పర్కాలలో శ్రీవీరన్న ఆయన సహచరులు గ్రామాలలో కాలినడకన పర్యటిస్తున్నారు-

వరంగల్ జిల్లా భూదాన కార్యకర్తల సమావేశం గతవారంఅడ్వొకేటు శ్రీ వి. రాజేశ్వరరావుగారి అధ్యక్షతలో జరిగింది- గాంధీజయంతి సందర్భంలో 5000 ఎకరాలభూమిని సేకరించడానికి ఈ సమావేశంలో నిర్ణయించబడింది-

నల్లగొండ జిల్లాలోని 70 గ్రామాలలో కాలినడకన పర్యటించే కార్యక్రమం రూపొందింపబడింది- శ్రీ మానిక్‌రావు, సుబ్బారావులతో సహా చాలమంది స్థానిక కాంగ్రెసువాదులు ఈ కార్యక్రమాన్ని జయప్రదంచేయడానికి కృషిచేస్తున్నారు. 10,000 ఎకరాలభూమిని సేకరించడానికి వారు నిర్ణయించారు.

ప్రస్తుతం కాలినడకయాత్ర భూదానోద్యమ జన్మస్థానమైన పోచంపల్లి లోనూ సమీపగ్రామాలలోనూ ప్రారంభించబడింది-

కరీంనగర్ జిల్లా భూదానయజ్ఞ సమితి సెప్టెంబరు 30 వ తేదీన సమావేశమై 6000 ఎకరాల భూమి సేకరణకు ఒక కార్యక్రమాన్ని రూపొందిస్తుంది- జిల్లాలో భూదానోద్యమాన్ని బలపరచడానికి కాంగ్రెసు మరియు సోషలిస్టు కార్యకర్తలు సహకరించి పనిచేస్తున్నారు.

ఖమ్మం జిల్లాలో భూదాన కార్యకర్తల సమావేశం అక్టోబరు 1 వ తేదీన జరుగుతుంది, శ్రీ యుతులు కొడురగిరి నారాయణరావు, సి-వెంకటరోటయ్య తదితరులు జిల్లాలో కాలినడక పర్యటన జరుపుతున్నారు-

హయిద్రాబాద్ జిల్లాలో 10 వేల యకరముల భూమి సంపాదించుటకు సంకల్పించబడినది. 15 రోజుల పాదయాత్ర హైదరాబాదు తాలూకాలోజరుపుటకు నిశ్చయించబడినది. జిల్లా సమితి కన్వీనర్ శ్రీ బాలచందు శ్రీనివాసరావు కొండ నర్సింగరావు నారాయణరెడ్డి మొదలగువారు ఈ పర్యటనలో పాల్గొనెదరు.

మహబూబ్‌నగరం జిల్లాలోని వర్గి, నాగర్‌కర్నూల్, మఖ్తల్ తాలూకాలలో పాదయాత్రలు జరుగుచున్నవి. స్వాగతసమితి అధ్యక్షులు, రెవెన్యూ ఉపమంత్రి శ్రీ బల్లెర్ల హన్మంతరావుగారు పాదయాత్ర చేయుచున్నారు. ఈ యాత్రలలో శ్రీ వర్గి లక్ష్మీకాంతరావు ఖాదీ నరసింహసూత్ర, మురళీధరశర్మ మొదలగువారు పాల్గొనెదరు. ఈజిల్లాలోని 50 వేల యకరముల భూమి వినోబాజీ వచ్చేవరకు సేకరించబడుచున్నది. హయిద్రాబాదు నగరములో ముగ్గురు, నలుగురు జట్లుగాకూడి, ఇంజీ, ఇంజీకి భూదాన సంపత్తిదాన సేకరణకు పోవలయునను కార్యక్రమము సిద్ధము చేయబడుచున్నది. ఇంతవరకు ఈ కార్యక్రమములో పనిచేయుటకు నమోదయిన వారిలో ఈక్రింది క్రమముగలరు. శ్రీయుత రాయెర్కాటు రాయెగారు పెన్షన్ సూపేదారు, శ్రీధర్ రావుగారు, పెన్షన్ డిప్టి సెక్రటరి రెవిన్యూ రాజా సుబదాసుగారు చింతా దుగోపాల్‌రెడ్డిగారు శ్రీవాసుదేవనాయక్ గారు శ్రీ ముందుముల నర్సింగరావు, కాశీనాథరావుగారు వైద్య స్పీకర్ అసెంబ్లీగార్లు గలరు.

హిందీ ప్రచార వారము

హయిద్రాబాద్, సెప్టెంబరు 28

హయిద్రాబాదు, సికింద్రాబాద్ నగర హిందీ ప్రేమికుండలుల యాజమాన్యమున అక్టోబరు 1 నుండి 7 వరకు హిందీప్రచార వారము జరుపబడును.

హయిద్రాబాదు శాసనసభ అధ్యక్షులు శ్రీ కాశీనాథరావు వైద్యగారు హిందీ ప్రచారమును ప్రారంభింతురు. శ్రీలక్ష్మణరావుగారు అధ్యక్షతవహింతురు.

ప్రారంభదినం

1-10-1955 వ తేదీ శనివారము సాయంత్రము 6 గంటలకు స్థానము: దివ్యజ్ఞాన సమాజము, హనుమాన్ టేక్డీ అధ్యక్షులు శ్రీలక్ష్మణరావు గారు, ప్రారంభకులు శ్రీకాశీనాథరావు వైద్య ఉపన్యాసకులు: పండితనరేంద్ర, శ్రీ వి. ఆంజనేయశర్మ, శ్రీ జె.కె. ప్రాణేశాచార్య, సంయోజకులు: శ్రీరామనాచార్య.

గాంధీజయంతి

2-10-55 ఆదివారం సాయంత్రం 6 గంటలకు, స్థానము: భూదానకుటీరము సుల్తాన్‌బజార్ హయిద్రాబాదు, అధ్యక్షులు శ్రీగోపాలరావు ఎక్బోటే ఉపన్యాసకులు: శ్రీ దామోదరదాస్ మూంధడా, సంయోజకులు శ్రీరామకృష్ణఘాత్.

సభ్యత్వ దినం

3-10-1955 సోమవారము హయిద్రాబాదు హిందీ ప్రచార సంఘము సకుటుంబ హిందీప్రేమికుండలికిని సభ్యులు చేర్పింపబడుదురు.

ప్రాంతీయభాషా దినం

4-10-1955 మంగళవారము సాయంత్రము 6 గంటలకు, స్థానము: క్లాత్ మర్చంట్సు అసోసియేషన్ హాలు, సికింద్రాబాదు. అధ్యక్షులు శ్రీ సి.వి.జి. మూర్తి, ఉపన్యాసములు శ్రీ ఆర్.ఎమ్. జోషి, శ్రీ ఎస్. సి. ఎస్. వెంకటాచార్య, శ్రీహనుమంతాచార్య ఉపాధ్యాయ, శ్రీఅబ్దుల్ కాదర్ సర్వరీ, శ్రీ భీష్మదేవళాత్రి, కవితాగానము: శ్రీభీష్మదేవళాత్రి, శ్రీదాశరథి, శ్రీసిద్దయ్య పురాణిక్, శ్రీ ఆర్. ఎమ్. జోషి, శ్రీహమీదుద్దీన్ షాహిద్, సంయోజకులు: శ్రీ ఎస్.సి.ఎస్.వెంకటాచార్య.

మహిళాదినము

5-10-1955 బుధవారము సాయంత్రము 6 గంటలకు, స్థానము: ఆంధ్ర యువతీసంఘము, బర్కత్‌పురా, హయిద్రాబాదు, అధ్యక్షురాలు శ్రీయుతి రంగమ్మ ఓబుల్ రెడ్డి, ఉపన్యాసములు: శ్రీమతి సుశీలా విద్యాలంకృతా శ్రీయుతి యల్లాప్రగడ సీతాదేవి, శ్రీమతి సూరి ఆంజనేయశర్మ, సంయోజకులు: శ్రీయుతి ఇల్లిందల శ్యామలాదేవిగారు, శ్రీయుతి స్వరాజ్య లక్ష్మిగారు హిందీ ప్రచారిక.

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య దుకాణం
సిద్దంబర్ బజారు- హైద, టెలిఫోన్ నెం. 4890

హైదరాబాద్, సెప్టెంబర్ 29

బంగారము- (మూస)	1తు॥	94-8-0
అశోక చీఫ్		94-14-0
నవరత్న-		61-8-0
బెండి-	100 తు॥	163-0-0
చిల్లర	1 తు॥	1-11-0

విద్యార్థిదినము

6-10-1955 గురువారము సాయంత్రము 6 గంటలకు,స్థానము:- హిందీ ప్రచారక విద్యాలయము అమీరుపేట హయిద్రాబాదు, అధ్యక్షులు శ్రీఎమ్ చెన్నారెడ్డిగారు, ఉపన్యాసకులు శ్రీరామకృష్ణఘాత్, డా॥ ఆర్యేంద్ర శర్మ, సంయోజకులు:- శ్రీ తేజనారాయణశాస్త్రి, శ్రీ జి. జి. శ్రీనివాసమూర్తి.

సాంస్కృతికదినము

7-10-55 శుక్రవారము సాయంత్రము 6 గంటలకు, స్థానము:-జంషెడ్ హాల్, మార్కెట్ వీధి సికింద్రాబాదు, అధ్యక్షులు:- శ్రీ డి. జి. బిరూ, 1. లలిత సంగీతము, 2. ఏకాంకిక నాటక ప్రదర్శనము, పైన్ ఆర్ట్సు ఎకాడమీ వారిది, 3. భరత నాట్యము, నృత్యము శ్రీయుతి కేశవరావుగారి శిష్యురాండ్రచే (1. అలరిప్పు 2. కరైఘాత్ 3. జాతి నర్తనము, 4. శబ్దము, 5. కృష్ణనీభేగనే బారో, 6. జాగన్వరము, 7. నడనరాహూర్ మొదలైనవి.

వాణిజ్యవ్యాపారాలు

గుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు (కర్దారు రేట్లు)

హయిద్రాబాద్ 29-9-55

120 శేర్ల వల్లా ఒక్కంటికి	
కొడ్డబియ్యం	38-0-0 41-0-0
కంబాల్లు	40-8-0 43-0-0
సాంబర్లు	46-0-0 51-0-0
వరంగల్ సాంబర్లు	52-0-0 55-0-0
సూకలు	25-0-0 32-0-0
గొట్టిబియ్యం	33-0-0 34-0-0
కందులు పెద్దవి	35-8-0 37-0-0
కందులు చిన్నవి	32-8-0 33-0-0
మినుములు	32-8-0 34-8-0
లంకలు	27-1-0 27-8-0
సెనగలు	25-8-0 29-8-0
బెల్లం	22-0-0 32-0-0
తెల్లశొన్నలు	22-0-0 24-8-0
మిరపకాయలు	100-0-0 130-0-0
పసుపు	180-0-0 207-0-0
పెసుర్లు	26-12-0 29-3-0
ఉల్లిగడ్డ కొత్తది	6-0-0 10-0-0
ఉల్లిగడ్డ పాతది	20-0-0 25-0-0
వింతవరుగు	20-0-0 28-8-0
కుసుములు	27-0-0 23-0-0
తెల్లపుప్పులు	60-0-0 70-0-0
ఇలాతికాయ కొత్తది	27-8-0
ఇలాతికాయలు చిన్నవి (సరు॥ 1 కి)	36-0-0
బోధనశక్కరి (సరు॥ 1 కి)	86-8-0
ఆముదాలు	32-0-0 32-8-0
పెద్దకందిపప్పు	43-8-0 47-0-0
చిన్న కందిపప్పు	44-0-0
శనగపప్పు	32-0-0 37-0-0

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు	సెప్టెం 29
ప్రారంభం	32.83
ముగింపు	32.80

పెనరపప్పు	41-0-0 45-0-0
మిరపపప్పు	52 0-0 55-0-0
లంకపిండి	33-8-0
16 శేర్ల మణుము	
ధనియాలు	11-8-0 12-8-0
సోంపు	4-8-0 6-0-0
12 శేర్ల మణుము	
అల్లం	2-8-0 5-8-0
యెల్లిగడ్డ	2-8-0 4-8-0
పుల్కూరు	10-0-0
40 శేర్ల మణుము	
నెయ్యి	95-0-0 115-0-0

ఈ ప్రకారము ఈ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టినవరుకులు వంపవచ్చును తెప్పించుకోవచ్చును.

సెంట్రల్ రైల్వే ముఖ్య ప్రకటన

1.10-55 నుండి రైళ్ళ నడుపయములలో ప్రజలు ఈ క్రింది ముఖ్యమైన మార్పులను గమనించవలెను.

1. హైదరాబాదు నుండి 15-15 KOII మరియు సికింద్రాబాదు నుండి 16-15 KOII బయలుదేరి మరునటి రోజు బెజవాడకు 2-20 KOII చేరును. నెం. 333 ఫాస్టుపాసింజరు 1-10-55 నుండి రద్దుచేయబడెను. రాయచూర్ విజయవాడ పాసింజర్‌ను సికింద్రాబాదు వద్ద ఆపుచేయుచున్నట్టి నెం. 333 ఫాస్టుపాసి జర్‌ను అదేరోజునుండి బెజవాడకు నడుపబడును. హైదరాబాదు నుండి 18 KOII మరియు సికింద్రాబాదు నుండి 18-55 KOII బయలుదేరి బెజవాడకు మరునటిరోజు 4-45 KOII చేరును.

2. నెం. 334 బెజవాడ- రాయచూర్ పాసింజర్ వాడి వద్ద మద్రాసు ఎగ్మోర్‌కు కలుపు సికింద్రాబాదు బొంబాయి మెయిల్ 1-10-55 నుండి సికింద్రాబాదు వద్ద 17-0 KOII హైదరాబాదు వద్ద 17-45 KOII అనగా 25 నిమిషములు మరియు 30 నిమిషములు వ్రస్తుతమున కంటె ముందుగా బయలుదేరును.

ఇతర రైళ్ళ రాకపోకల మార్పులను స్టేషన్‌మాస్టర్ల నుండియు స్టేషనులవద్ద ప్రదర్శించబడిన టైటేబిల్ టేబిల్సు నుండియు పొందగలరు.

4 వ సంయుక్త వారము.

ఇంపైన సంగీతము సొంపైన నృత్యములతో నిండిన మహత్తర చిత్రము,

మరుపురాని మనోహరమైన ఘట్టములతో నిండిన

ఆర్. కె. ఫిలిమ్స్ వారి

“శ్రీ 420”



తా: నర్గీస్, రాజ్‌కపూర్, నాదిరా, నిమ్మో, కుమార్, లలితపవర్.

దిల్ షాద్ ★ అజంతా

హైద్రాబాద్. సికింద్రాబాద్.

ఆట సమయములు:- 2-30, 6-0, 9-30 KOII

రెండు థియేటరుల వద్ద ఉ॥ 11-0 నుండి 1-0 KOII వరకు అడ్వాన్సు బుకింగ్ తెరవబడును.

Cima ఇస్తి ఇండియా ఫిలిం కార్పొరేషన్ రిలీజ్.





సంతోష వార్త

ప్రజలు కోరినందున ప్రజాసేవకై నాంపల్లి స్టేషన్ సమీపమునగల కుల్దీప్ మెడికల్ హాల్ ప్రఖ్యాత డాక్టరు చోహాన్‌గారు ఈ క్రింది విలాసముగా ఒక బ్రాంచి తెరచినారు. ఇచట అన్ని రకముల పురాతన, మరియు చెప్పరాని రోగములును చాల సమర్థముగా కుదుర్చబడును. కావున అవసరముగల వారలు వెంటనే వచ్చి తమ నూతనజీవితమును తమశక్తి, పొగొట్టుకొన్న యవ్వనమును తిరిగిపొందుడు. పురుష, స్త్రీ సంబంధ వ్యాధుల నివారణకై మాతో ఉచిత సలహాపొందుడు.

సంప్రదించు వేళ

హెడ్డాఫీసు నాంపల్లి:- ఉ॥ 10 గం॥ నుండి సా॥ 8 గం॥ వరకు

బ్రాంచి ఆఫీసు:- ఉ॥ 7-30 నుండి 9 గం॥ సా॥ 8 నుండి రాత్రి 10 గం॥ వరకు

బ్రాంచి ఆఫీసు అడ్రసు:

కుల్దీప్ మెడికల్ హాల్

శంకర్‌షీర్ హోటల్ ప్రక్కన పెట్రోలుపంపు సమీపము, ఉస్మాన్‌షాహీరోడు

హైద్రాబాద్,